




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 242 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 9 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 242 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 9 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## రాసిపెట్టుకోండి... ఎవరినీ వదలం...

# మామూలుగా ఉండదు

### మరోసారి జగన్ వార్నింగ్

- వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టబోమన్న జగన్
- పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచన
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని హామీ



పెన్ పవర్ డెస్క్:వైసీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, అలాంటి పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, 'జగన్ 2.0'లో వారికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలానికి చెందిన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నేతలతో జగన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... కేవలం వైసీపీని ప్రేమించినందుకు, అభిమానించినందుకు కార్యకర్తలు అనేక బాధలు పడుతున్నారని, వారి ఆవేదనను తాను చూస్తున్నానని అన్నారు. "మీ బాధలు చూస్తున్నాను. హామీ ఇస్తున్నాను. ఎవ్వరినీ వదలం. ఎక్కడున్నా సరే, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం" అని జగన్ స్పష్టం చేశారు.ప్రస్తుతం చంద్రబాబు, కొందరు పోలీసులు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో, రేపు అదే మొలకెత్తుతుందని జగన్ వ్యాఖ్యానించారు. "ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు ఆనాడు ఎక్కడున్నా, రిటైరైనా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అది మామూలుగా ఉండదు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, ప్రశ్నించకూడదనే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెడుతున్నారని, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. సంబంధం లేని వారిని కూడా కేసుల్లో ఇరికిస్తున్నారని, గతంలో ఇటువంటి రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజల్లో చులకన అయ్యారని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని జగన్ విమర్శించారు. ఈ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా వెంటనే

వివరాలు 2లో..

## కీలక నిర్ణయాలు తీసుకున్న

# ఏపీ కేబినెట్

- ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ తీర్మానం
- చెరువు మట్టిని రైతులకు ఉచితంగా తరలించేందుకు అనుమతి
- వేదికలపై తన పక్కన పవన్ కల్యాణ్ కూర్చునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావే శంలో అనేక కీలకమైన నిర్ణయాలకు ఆమోదముద్ర లభించిం ది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలతో పాటు, పరిపాలనా పరమైన పలు అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి కీలక తీర్మానాలు చేసింది.రాష్ట్ర మంత్రివర్గం 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఆపరేషన్ నిర్వహించిన త్రివిధ దళాలను అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అదేవిధంగా, అమరావతిలో పునర్నిర్మాణ పనులను ప్రారంభించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేబినెట్ ధన్యవాదాలు తెలియజేసింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు

వివరాలు 2లో..

## ములుగులో మందుపాతర పేలుడు..

## ముగ్గురు పోలీసుల మృతి!

- ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు ఘటన
- మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా దుర్ఘటన
- కర్రెగుట్టల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అడవుల్లో గాలింపు



పెన్ పవర్ డెస్క్:ములుగు జిల్లాలో మావో యిస్టులు అమర్చినట్లు భావిస్తున్న మందుపాతర పేలిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు ధృవీకరించాల్సి ఉంది.వాజేడు మండల పరిధిలోని వెంకటాపురం మండల సరిహద్దుల్లో గల అటవీ ప్రాంతంలో ఈ సంఘటన

వివరాలు 2లో..

## ఇది ఊహకందనిది

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

- ఆపరేషన్ సిందూర్" పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు
- ఆపరేషన్ కచ్చితత్వం ఊహకందనిదని, అత్యంత ప్రశంసనీయమని వ్యాఖ్య
- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం, పలువురు ఉగ్రవాదులు హతం
- అమాయకులకు హాని కలగకుండా, తక్కువ నష్టంతో ఆపరేషన్ పూర్తి

వివరాలు 2లో..



## విద్యుత్ శాఖపై జగన్ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది

- రాష్ట్ర శ్రేయస్సు పట్ల జగన్‌కు శ్రద్ధ లేదని మంత్రి గొట్టిపాటి విమర్శ
- సొంత మీడియా ద్వారా జగన్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- వైసీపీ ప్రభుత్వం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసిందని, తాము తక్కువకే కొంటున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:దేశ భద్రత విషయంలో ప్రజలందరూ ఏకతా టిపై నిలుస్తుంటే, రాష్ట్ర ప్రగతి విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ కు మాత్రం ఆసక్తి ఉండటం లేదని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శిం చారు. జగన్ తన సొంత ప్రచార సాధ నాల ద్వారా నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అయితే ప్రజలు ఇటువంటి తప్పుడు


వివరాలు 2లో..

## దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

### పాకిస్థాన్ ఎంపీ కన్నీంటి పర్యంతం

- భారత్ దాడులతో పాక్ విలవిల... పార్లమెంట్‌లో ఎంపీ ఆవేదన
- ఆపరేషన్ సిందూర్, పాక్‌లో డ్రోన్ల కలకలంపై ఎంపీ ఆందోళన
- భారత్ నుంచి మమ్మల్ని కాపాడలంటూ పాకిస్థాన్ ఎంపీ కన్నీరు!
- మనల్ని నిందితుల్లా చూస్తున్నారని ఆవేదన


వివరాలు 2లో..



## పాక్ మిసైల్ దాడులకు ప్రయత్నించింది..

## మేం కూడా అదే రేంజులో బదులిచ్చాం

- మరోసారి మీడియా ముందుకు వచ్చిన వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ
- జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పుల ఉద్ధృతి
- కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, రాజౌరి సెక్టార్లలో దాడులు
- పాక్ కాల్పుల్లో 3 మహిళలు, 5 చిన్నారులతో సహా 16 మంది అమాయకుల మృతి
- దాయాది చర్యలకు భారత్ బలమైన సమాధానం ఇచ్చిందన్న మహిళా సైనికాధికారులు
- పాక్ సంయమనం పాటిస్తే, ఉద్రిక్తతలు పెంచబోమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సరిహద్దు గ్రామాల ప్రజలపై కాల్పులు జరిపి 16 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నందునే పాకిస్థాన్ పై దాడులు చేయాల్సి వచ్చిందని భారత వాయుసేన వింగ్ కమాండర్

వివరాలు 2లో..

## శ్రీసిటీకి విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

- ఎల్‌జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్న మంత్రి
- రాబోయే 4ఏళ్లలో శ్రీసిటీకి తిరుపతి ఎయిర్‌పోర్టుతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని వెల్లడి
- ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఏపీను ఎంచుకున్న ఎల్‌జీకి లోకేశ్ ధన్యవాదాలు




పెన్ పవర్ డెస్క్: అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ ఇవాళ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.... ఎల్‌జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇక్కడ అనుబంధ యూనిట్లతో పాటు ఎల్‌జీ సిటీ నిర్మించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని తెలిపారు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే

వివరాలు 2లో..

## భారత్ దాడిలో దెబ్బతిన్న రావల్పిండి క్రికెట్ స్టేడియం

- భారత్ లోని పలు నగరాలపై దాడికి యత్నించిన పాక్
- ప్రతీకార దాడులు చేస్తున్న భారత్
- పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్ ఉండే రావల్పిండిపై డ్రోన్లతో దాడి?



పెన్ పవర్ డెస్క్:భారత్ లోని పలు నగరాలపై దాడులకు యత్నించిన పాక్ ప్రయత్నాలను భారత బలగాలు తిప్పికొట్టాయి. పాక్ మిస్సైల్ ను గాల్లోనే పేల్చివేశాయి. దీనికి సమాధానంగా భారత్... పాక్ పై డ్రోన్లతో విరుచుకుపడుతోంది. లాహోర్ లోని కీలక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేసింది. పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్ ఉండే రావల్పిండిపై కూడా డ్రోన్ దాడులు జరిగినట్టు తెలుస్తోంది. కాగా, రావల్పిండి క్రికెట్ స్టేడియం వద్ద ఓ డ్రోన్ కూలిపోయినట్టు తెలిసింది. దాంతో, అక్కడి రెస్టారెంట్ తో పాటు, స్టేడియం

వివరాలు 2లో..

## జగన్ పాలేరు కేశినేని నాని...

## ప్రజారాజ్యంలో చేరి చిరంజీవినే విమర్శించారు

- కేశినేని నానికి వెన్నుపోటు రాజకీయాలు అలవాటన్న కేశినేని చిన్ని
- టీడీపీ ద్వారా గెలిచి వైసీపీకి నాని అమ్ముడుపోయారని ఆరోపణ
- లిక్కర్ స్కామ్‌లో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న వ్యక్తే సూత్రధారి అని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:విజయవాడ రాజకీయాలు మరోసారి వేడెక్కా యి. వైసీపీ నేత, మాజీ ఎంపీ కేశినేని నాని చేసిన ఆరోపణలపై ఆయన తమ్ముడు, ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో ప్రతిస్పం దించారు. నానికి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నేను మారాను.. నన్ను అర్థం చేసుకోండి ప్లీజ్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.

**చుట్టూ కోటరీ...**

దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదు.

**సంక్షేమ పథకాలను అమలు చేసినా...**

దీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.

**వాలంటీర్లే అసలు సమస్యా?**

మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

### పాక్ మిసైల్ దాడులకు ప్రయత్నించింది..

# మేం కూడా అదే రేంజులో బదులిచ్చాం

- మొదటి పేజీ తరువాయి

వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీ వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి విజయవంతం కాగా, ఈ సాహసోపేత ఆపరేషన్ కు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ నేతృత్వం వహించారు. ఆపరేషన్ అనంతరం వారిద్దరూ మీడియా ముందుకు వచ్చి బ్రీఫింగ్ ఇచ్చారు. ఇవాళ, పాక్ పై ఆపరేషన్ సిందూర్ 2.0 అనంతరం వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ మరోసారి మీడియా ముందుకు వచ్చారు.

జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం తన దుందుడుకు చర్యలను మరింత తీవ్రతరం చేసిందని, అకారణంగా జరుపుతున్న కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులతో సహా మొత్తం 16 మంది అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పాకిస్థాన్ దుశ్చర్యలకు భారత సైనిక దళాలు ధీటుగా ప్రతిస్పందించాయని వారు తెలిపారు. "జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, మేంధార్ మరియు రాజౌరి సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలు లేకుండానే మోర్టార్లు, భారీ శతఘ్నులతో కాల్పుల తీవ్రతను గణనీయంగా పెంచింది" అని తెలిపారు. ఈ కాల్పుల వల్ల అమాయకులైన పౌరులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాకిస్థాన్ సైన్యం జరుపుతున్న ఈ అకారణ కాల్పులను అడ్డుకోవడానికి, వారి మోర్టార్ మరియు శతఘ్నుల దాడులను నిలువరించడానికి భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిస్పందించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. "పాకిస్థాన్ నుంచి వస్తున్న కాల్పులను ఆపడానికే భారత సైన్యం చర్యలు తీసుకుంది" అని వివరించారు.

అయితే, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకూడదనే నిబద్ధతతో భారత సాయుధ దళాలు ఉన్నాయని పునరుద్ఘాటించారు. "పాకిస్థాన్ సైన్యం సంయమనం పాటిస్తూ, ఒప్పందాలను గౌరవిస్తే, మేము కూడా ఉద్రిక్తతలను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోము" అని పేర్కొన్నారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని, అయితే దేశ సార్వభౌమత్వాన్ని, పౌరుల భద్రతను కాపాడుకోవడంలో రాజీపడే ప్రసక్తే లేదని పరోక్షంగా హెచ్చరించారు.

# కీలక నిర్ణయాలు తీసుకున్న ఏపీ కేబినెట్

- మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. ప్రధానంగా, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాష్ట్ర రాజధానిగా అమరావతి పేరును చేర్చే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఏపీ రాజధాని అమరావతి అని స్పష్టం చేస్తూ కేబినెట్ తీర్మానించింది. ఈ తీర్మానం కాపీని కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల అమలుపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై కూడా మంత్రులు చర్చించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ పర్యటన సందర్భంగా ప్రధాన వేదికపై సీటింగ్ ఏర్పాట్ల అంశం కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేసినట్లు సమాచారం. కేంద్ర మంత్రులను ఒకవైపు, రాష్ట్ర మంత్రులను మరోవైపు కూర్చోబెట్టేలా ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. తన పక్కన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసీనులయ్యేలా ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. జలవనరుల

శాఖ పరిధిలో కంపెనీల చట్టం కింద జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని చెరువులలో పూడికతీత ద్వారా లభించే మట్టిని రైతులు తమ పొలాలకు ఉచితంగా తరలించుకునేందుకు అనుమతిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అర్బన్ డిజైన్ ప్లానింగ్ సెల్ ఏర్పాటుకు, అలాగే పర్యాటక ప్రాజెక్టులలో ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహకాలు అందించేందుకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

**పెన్ పవర్ డెస్క్:**పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదా డి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు చోటుచేసుకుంటున్నాయి. నిన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత్, నేడు పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ, గుజ్రాన్‌వాలా సహా మొత్తం 12 నగరాలపై డ్రోన్లు కలకలం రేపాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ఎంపీ ఒకరు వారి పార్లమెంటులో ఒకింత కన్నీటి పర్యంతమయ్యారు.

ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పాకిస్థాన్ పార్లమెంట్‌లో సదరు పార్లమెంట్ సభ్యుడు కన్నీటిపర్యంతమైన దృశ్యాలు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి.

సదరు ఎంపీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ, "దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి. మిమ్మల్ని వేడుకుంటున్నాను" అని రోదిస్తూ అభ్యర్థించారు. "ఇది మా తప్పిదమో, మా లోపమో, లేదా మరేదైనా కారణమో తెలియదు కానీ, ప్రస్తుతం మమ్మల్ని అన్నిచోట్లా నిందితుల్లా పరిగణిస్తున్నారు. మనమందరం దేవుడిని క్షమాపణ కోరాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యుత్ శాఖపై జగన్ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది

- మొదటి పేజీ తరువాయి

ప్రచారాలను విశ్వసించరని ఆయన స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పీక్ అవర్స్‌లో యూనిట్ విద్యుత్‌ను రూ. 9.38 చొప్పున కొనుగోలు చేశారని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అత్యవసర సమయాల్లో కూడా యూనిట్‌ను కేవలం రూ. 4.60కే సమకూర్చుకుంటోందని ఆయన వివరించారు. జగన్ ప్రభుత్వం యూనిట్‌ను రూ. 5.12కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుందని, అయితే సెకీ (%ాజుజ×%) నుంచి రూ. 2.49కే కొనుగోలు చేసిందనడంలో వాస్తవం లేదని గొట్టిపాటి పేర్కొన్నారు.

"రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కుదుర్చుకున్న యాక్సిన్ రెన్యూవబుల్ ఎనర్జీ – బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందం ద్వారా ప్రజలకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుంది" అని మంత్రి తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం, యాక్సిన్–బ్రూక్‌ఫీల్డ్ సంస్థ రైతుల నుంచి 1,700 ఎకరాల భూమిని లీజుకు తీసుకుంటుందని, ఎకరాకు రూ. 31 వేల చొప్పున లీజు చెల్లించేలా అంగీకారం కుదిరిందని ఆయన వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు లీజు మొత్తాన్ని 5 శాతం పెంచేలా కూడా ఒప్పందంలో పొందుపరిచారని గొట్టిపాటి వివరించారు. గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను రూ. 1.25 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని మంత్రి ఆరోపించారు. ఆ ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలు ఇప్పటికీ మోయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# శ్రీసిటీకి విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

సమష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని కొనసాగిద్దామని ఎల్‌జీ సంస్థ ప్రతినిధులతో మంత్రి అన్నారు. ఒక ప్రతిష్ఠాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్‌జీ ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోందని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

భారత్‌లో కొరియా రాయబారి లీ సియాంగ్ హెూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైందని, ఇప్పుడు ఎల్‌జీ వస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్,

భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హెూ, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ హెూం సొల్యూషన్స్ సీఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సీఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాశ్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణ) చుక్కపల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### రాసిపెట్టుకోండి... ఎవరినీ వదలం...

# మామూలుగా ఉండదు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని, ఒకరోజు తిరుపతి లడ్డూ వివాదం, మరోరోజు సినీ నటి కేసు అంటూ ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం టీడీపీ వారికి లేదని, ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడంతో, పిల్లలు తమ రూ. 15 వేలు, రైతులు రూ. 26 వేలు, అవ్వలు రూ. 48 వేలు, యువత రూ. 36 వేలు ఏమయ్యాయని నిలదీస్తున్నారని, దీనికి సమాధానం చెప్పలేని దుస్థితిలో టీడీపీ ఉందని జగన్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను చంద్రబాబు ప్రభుత్వం నాశనం చేసి, నిర్వీర్యం చేసిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## ఇది ఊహకందనిది

**పెన్ పవర్ డెస్క్:**భారత రక్షణ దళాలు నిర్వహించి న 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించిన తీరు, దాని కచ్చితత్వం ఊహకందనిదని, ఇది అత్యంత ప్రశంసనీయమైన విజయమని ఆయన కొనియాడారు. మన సైన్యం చూపిన ధైర్యసాహసాలకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' గురించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్ అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడింది, ఇది ఊహకు కూడా అందని విషయం, చాలా ప్రశంసించదగినది" అని పేర్కొన్నారు. ఈ కీలకమైన ఆపరేషన్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, ఈ చర్యలో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు మంత్రి తెలిపారు. ఈ ఆపరేషన్ యొక్క విశిష్టతను వివరిస్తూ, ఏ ఒక్క అమాయకుడికీ ఎలాంటి హాని కలగకుండా, అత్యంత కనిష్ట స్థాయిలో అనుబంధ నష్టంతో దీనిని పూర్తి చేయడం జరిగిందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇటువంటి సంక్లిష్టమైన ఆపరేషన్లను అతి తక్కువ నష్టంతో పూర్తి చేయడం భారత దళాల సామర్థ్యానికి, వ్యూహాత్మక నైపుణ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. భద్రతా దళాల అంకితభావం, సాహసోపేతమైన చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

### ములుగులో మందుపాతర పేలుడు..

## ముగ్గురు పోలీసుల మృతి!

- మొదటి పేజీ తరువాయి

చోటు చేసుకుంది. నిషేధిత మావో యిస్టు పార్టీ కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలిందని సమాచారం. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో నిన్న భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో, మావోయిస్టుల కదలికలు పెరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు, సరిహద్దు ప్రాంతాలతో పాటు ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. వెంకటాపురం పరిసర అటవీ ప్రాంతంలో చేపట్టిన ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగానే ఈ మందుపాతర పేలుడు సంభవించింది.

### జగన్ పాలేరు కేశినేని నాని... ప్రజారాజ్యంలో

## చేరి చిరంజీవినే విమర్శించారు

- మొదటి పేజీ తరువాయి


వెన్నుపోటు రాజకీయాలు అలవాటుగా మారాయని, ఆయన టీడీపీ ద్వారా గెలిచి వైసీపీకి అమ్ముడుపోయారని చిన్ని ధ్వజమెత్తారు. జగన్ వద్ద నాని పాలేరుగా చేరారని విమర్శించారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో చేరి చిరంజీవినే విమర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ హయాంలో రూ. 3,200 కోట్ల విలువైన లిక్కర్ స్కామ్ జరిగిందని, దీని వెనుక తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న వ్యక్తే సూత్రధారి అని కేశినేని చిన్ని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో, రాజ్ కసిరెడ్డితో పాటు మరో ముగ్గురికి మాత్రమే ప్యాలెస్‌లోకి ప్రవేశం ఉందని తెలిపారు. ఈ ఆరోపణలపై తాను సీబీఐ విచారణకు సిద్ధమని, జగన్ కూడా సిద్ధమా? అని చిన్ని సవాల్ విసిరారు. లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే నాని తనపై నీచమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్ కసిరెడ్డితో తాను వ్యాపార లావాదేవీలు జరిపిన మాట వాస్తవమేనని అంగీకరించిన చిన్ని... కసిరెడ్డికి జగన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయని తెలిసిన తర్వాత ఆయనకు తాను దూరంగా ఉన్నానని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో లిక్కర్, ఇసుక మాఫియాపై నాని ఎందుకు ఒక్కసారైనా ప్రశ్నించలేదని నిలదీశారు. తాను నికార్సైన తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధినని, బురద రాజకీయాల జోలికి వెళ్లనని కేశినేని చిన్ని పేర్కొన్నారు. జగన్ కార్యాలయాల్లోనే లిక్కర్ స్కామ్ లావాదేవీలు జరిగాయని, దీనిపై సీబీఐకి ఫిర్యాదు చేశానని, 24 గంటల్లో జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు.

## భారత్ దాడిలో దెబ్బతిన్న రావల్పిండి క్రికెట్ స్టేడియం

- మొదటి పేజీ తరువాయి

కొంత మేర దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ దాడిలో ఇద్దరు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలించారు. రావల్పిండిలో ఈ రాత్రి పీఎస్ఎల్ క్రికెట్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ నిర్వహణపై అనుమాన మేఘాలు అలముకున్నాయి. భారత్ తో ఉద్రిక్తతల నేపథ్యంలో పీఎస్ఎల్ లోని మిగతా మ్యాచ్ లను పాక్ క్రికెట్ బోర్డు దుబాయ్ కి మార్చాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

పెన్ పవర్
ప్రకాశం



# ఉపాధి హామీలో చిన్నారులు

### కూలీలకు నాలుగు వారాలుగా పడని వేతనాలు
### మండుటెండలో ఎండుతున్న కూలీలు
### కాయా కష్టానికి ఫలితం అడిగితే ఇదిగో వస్తాయి... అదిగో వస్తాయి...
### ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యం



**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 8**

కనీస వేతనం గిట్టుబాటు అయినా కాకపోయినా ఉపాధి పనులకు విధిగా హాజరవుతున్న వేతనదారులకు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. సకాలంలో వేతనాలు లభిస్తాయన్న హామీ లేని ఉపాధి కల్పన ఎందుకు అన్న చందంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలి డబ్బులు చేతిన పడితే ఇళ్లు గడుస్తుంది కదా అన్న ఆశతో కష్టనష్టాలకోర్చి పనులు చేస్తున్నా ఫలితం దక్కడం లేదన్న చందంగా పలువురు వేతనదారులు వాపోతున్నారు. ఉపాధి పనుల కల్పన పరవా లేదనుకున్నా వేతనాలు అందని పరిస్థితి తమని ఇబ్బందుల పాలుచేస్తుందని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు ఉపాధి వేతనాలు అందలేదంటే వేతనదారుల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో ఇట్టే అర్ధ మవుతుంది.

**ఉపాధి లో చిన్నారులే ఎక్కువ...:** పోలినేని చెరువు పంచాయతీ లో , గరుకు పాలెం, లింగ పాలెం ఉపాధి హామీ పనిలో ఎక్కువమంది చిన్నారుల కనిపిస్తున్నారు. ఒకప్పుడు పెద్దలు పనికి.. పిల్లలు బడికి.. అన్నారు . నేడు పెద్దలు ఇంటికి.. పిల్లలు పనికి అనే చందనంగా ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. అయితే ఎక్కువ మంది అమ్మ, నాన్న, తాతయ్య అమ్మమ్మ పాలికి బదులు వచ్చామని చెబుతున్నారు. అందరూ 12 నుంచి 15 సంవత్సరాల వయస్సు గలవారే.

**భానుడి విశ్వరూపం...:** ఎండాకాలంలో భానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 గంటలకు వెళ్ళి 9 గంటలకి వచ్చేస్తున్నారు. అప్పటికే ఎండ సుర్రమంటుంది. కూలీలు ఎండ తీవ్రతతో ఇబ్బందది పడుతున్నారు. ఉపాధి నిబంధనల ప్రకారం కూలీలకు పనిచేసే చోట టెంట్లు ఏర్పాటు చేయాలి. కానీ అవేమీ కనిపించడం లేదు. అసలు అవి ఉన్నాయా లేవా అన్నది తెలియని పరిస్థితి. దీంతో కూలీలు చెట్ల కింద సేద తీరుతున్నారు.

**సౌకర్యాలు లేవు...:** మండలంలోని లింగ పాలెం, గరుకు పాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులు చేస్తున్నారు. అక్కడ కనీసం మంచినీటి సౌకర్యం లేదు. టెంట్లు కూడా వేయలేదు. ఎండకు ఎండుతూ ఉపాధి పనులు చేస్తున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు వారాలుగా రాని టిఏ లింగ పాలెం గ్రామంలో నాలుగు వారాలుగా పనులు చేస్తున్నామని కూలీలు తెలిపారు . అయితే ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. పని మొదలు పెట్టి నెల కావస్తున్నా ఏం అధికారి అటువైపు కన్నెత్తి చూడలేదని చెప్పుకోవచ్చారు. టెక్నికల్ అసిస్టెంట్ ప్రతి వారం కొలతలు తీసి కూలీలకు ఎంత వేతనం పడిందో చెప్పాలి. నెల రోజుల అవుతున్న టెక్నికల్ అసిస్టెంట్ రాకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**టిఏ వివరణ...:** లింగ పాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశంలోని కొలతలు విషయంపై టెక్నికల్ అసిస్టెంట్ నాగార్జున ను “” పెన్ పవర్”” వివరణ కోరగా తాను వచ్చి నెల రోజులు అవుతుందన్నారు. అయితే సిబ్బంది కొరతతో తనకు 8 పంచాయతీ లు ఉన్నాయని రెండు రోజుల్లో వెళ్ళి కొలతలు వేసి కూలీలకు న్యాయం చేస్తామన్నారు.



# ప్రభలకు పక్కం కట్టాల్సిందే.??

### పీసీపల్లి పోలీసు శాఖలో వసూల్ రాజాలు! -అదరు బెదురు లేకుండా వసూళ్లకు పాల్పడుతున్న ఓ పోలీసన్న
### ఉన్నతాధికారుల హెచ్చరికలు సైతం బేఖాతరు -వసూళ్ళకు సెపరేట్ గా స్టేషన్లో ఇద్దరు కానిస్టేబుళ్లు...
### చర్చనీయాంశం అవుతున్న ఆ పోలీసన్న తీరు -అధికార పార్టీ నాయకులైన పక్కం కట్టాల్సిందే
### స్టేషన్ కు వెళ్లాలంటే బయపడుతున్న ప్రజలు





**పీసీ పల్లి పెన్ పవర్ మే 8**

వారికి పై అధికారులు అంటే పట్టింపు లేదు. ఏసీబీ అంటే అదురు లేదు. ఉద్యోగం ఊడుతుందన్న బెదురు అసలే లేదు. అందిన కాడికి దోచుకోవడమే వారి పని. ఇది ఎక్కడో అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఇక్కడే పీసీ పల్లి పోలీస్ స్టేషన్ లో. పోలీసులు వారికి ఇష్టమొచ్చినట్లు అడ్డదారిలో అందినకాడికి దోచుకుంటూ రెచ్చిపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పెద్ద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగళపురం గ్రామ శివారులో వెలసి యున్న శ్రీ పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. అమ్మవారికి అక్కడ మేక పోతులు, పొట్టేళ్లు కొట్టి పొంగళ్ళు పెట్టడం, బొల్లావులు, వీరతాళ్ళుతో ఆచార సాంప్రదాయ బద్దంగా జాతర నిర్వహిస్తుంటారు. గంగమ్మ తల్లి తిరునాళ చూడడానికి చుట్టుపక్క గ్రామాలే కాకుండా ఇతర నియోజకవర్గాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. ప్రతి సంవత్సరం అమ్మవారి ప్రాంగణ స్థలంలో కరెంటు ప్రభలు నిర్వహిస్తుంటారు. అయితే ఇక్కడే ట్విస్ట్ మొదలైంది. గత సంవత్సరం ఎన్నికల కోడ్ నిబంధనలు మేరకు ప్రభలు కట్టడం ఆపేశారు. గత సంవత్సరం కరెంట్ ప్రభలు నిర్వహణ లేదు. కాబట్టి ఈ సంవత్సరం ఇంతకు ముందు కంటే అంగరంగ వైభవంగా చేయాలనే ఆలోచనతో అటు అధికార పార్టీ , ప్రతిపక్ష పార్టీ ఇరువర్గాల వారు పోటా పోటీగా ప్రభల నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే అదునుగా భావించిన స్థానిక మండల పోలీసన్న ఎలాంటి అదురు బెదురు లేకుండా వసూళ్ళ తెగబడ్డారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**రికార్డింగ్ డ్యాన్సులకు సిగ్నల్ ఇచ్చేసిన ఎస్సై కోటయ్య??**

ఈ నేపథ్యంలో ఇంతకు ముందు లాగానే ఈ సంవత్సరం కూడా 9 కరెంటు ప్రభలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఇదే అదునుగా భావించిన పోలీసులు ముందుగానే కరెంటు ప్రభలు నిర్వహించే వారితో కుమ్మక్కై ఒక్కో కరెంటు ప్రభ పై 15 మంది 20 మంది అమ్మాయిలతో డ్యాన్స్ వేసేందుకు అనుమతులు కూడా ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు ఒక్కో ప్రభ నుంచి 30 నుంచి 50 వేల రూపాయలు కూడా పక్కం కట్టాల్సిందేనని ముందుగానే వారికి హుకూం జారీ చేసినట్లు కూడా చెప్పుకుంటున్నారు. ఈ వసూళ్లకు ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసినట్టు విశ్వసనీయ సమాచారం.!

**ముడుపులు ముట్ట చెబితేనే డ్యాన్సులు!..:** అధికార పార్టీ నాయకులైన ప్రతిపక్ష పార్టీ నాయకులైన ముడుపులు చెల్లించాల్సిందేనని ఎస్సై ఖారాకండిగా చెబుతున్నట్లు ప్రభల నిర్వహించే వారిలో కొందరు చెప్పుకుంటున్నారు. అయితే ఇందులో పోలీసులకి ఇచ్చే డబ్బులు అమ్మవారి హుండీలో వేస్తే కాస్త పుణ్యమైన వస్తుందని ఇలాంటి దరిద్రం మునుపెన్నడూ లేదని అధికార పార్టీ నాయకులే కొందరు అక్కడక్కడ చెప్పుకుంటున్నారు. కొంతమంది మాత్రం పోలీసులతో సమస్య లెందుకని అడిగిన కాడికి ముందుగానే మూడుపులు ముట్ట చెప్పి అనుమతులు తీసుకుంటున్నట్టుగా బహిరంగంగా చర్చించుకుంటున్నారు. దీంతో పని కావాలన్నా సమస్యలు చెప్పుకోవాల్సి వచ్చిన పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటేనే ప్రజలు వణుకుతున్నారు.

# ఉపాధి హామీ పథకం పనుల ఆకస్మిక తనిఖీ
## పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 08**

జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు పటిష్టంగా చేపట్టడంతో పాటు యావరేజ్ కూలీ రేట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డ్వామా అధికారులను ఆదేశించారు. గురువారం టంగుటూరు మండలం, జయవరం గ్రామ పంచాయితీలో ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా జయవరం గ్రామంలో సాగునీటి కాలువ పూడిక తీత పనులను పరిశీలన చేసి పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు జిల్లా కలెక్టర్ వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీలు వారి పనిచేసిన దానికి సకాలంలో వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి లేనిదీ ఆరాతీశారు. అదేవిధంగా కూలీల హాజరు పట్టిక పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ షెడ్ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుని పని చేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పదకం సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీ మేడపల్లి రాజమ్మ నాకు విడో పెన్షన్ రావడం లేదని, పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పెన్షన్ మంజూరు కు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి నా భర్తకు ఆరోగ్యం బాగాలేక మంచంలోనే ఉన్నారని, నా కుమారుడు కూడా మరణించడం జరిగిందని, పెన్షన్ మంజూరు చేయాలని గ్రామస్థురాలు యరజర్ల భారతమ్మ జిల్లా కలెక్టర్ ను కోరగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను ఆదేశించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల నీటితొట్టె ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మూగ జీవాల దాహాన్ని తీర్చే ఉద్దేశ్యంతో ఈ పశువుల నీటితొట్టె నిర్మాణాన్ని ఉపాధి హామీ పథకం కింద రూ. 35,783/- ల ఖర్చు తో నిర్మించడం జరిగింది. అనంతరం ఎరమోసు సుధాకర్ పొలంలో నిర్మిస్తున్న ఫారం పాండ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలన చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో యల్లవరపు వెంకట సుబ్బారెడ్డి ఇంటి పై పిఎం సూర్యఘర్ పథకం కింద నిర్మించుకున్న సోలార్ ప్యానెల్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలన చేసారు. జిల్లా కలెక్టర్ వెంట డ్వామా పిడి జోసెఫ్ కుమార్, తహసీల్దారు ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ పేరమ్మ, విద్యుత్ శాఖ ఈఈ మాకినేని. హరిబాబు, ఎంపిడిఓ, డ్వామా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్
## విజయం దేశభద్రతకు మైలు రాయి



**గిద్దలూరు పెన్ పవర్ మే 8**

ఆపరేషన్ సిందూర్” విజయం దేశ భద్రతా రంగంలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిందని, ఉగ్రవాదుల అణచివేతలో భారత సైన్యం ప్రదర్శించిన వ్యూహాత్మక ధైర్యసాహసాలు అత్యంత ప్రశంసనీయమని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయంతో దేశ శత్రువులకు గట్టి బుద్ధి చెప్పగలిగామని, భారత భద్రతా దళాల శౌర్యం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయములో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, రక్షణ శాఖ సమర్థత మరియు భద్రతా వ్యవస్థల సమన్వయం ప్రధాన కారణాలని తెలిపారు. దేశ భద్రతకు మార్గదర్శకులుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ సైనిక రంగంలో మహిళల కీలక పాత్రను గర్వకారకంగా గుర్తించాలని. ఈ ఆపరేషన్ సిందూర్ వంటి కీలక చర్యల్లో కల్నల్ సోఫియా ఖురేషి ,భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లు తమ నిబద్ధత, క్రమశిక్షణ, సమర్థ నేతృత్వం ద్వారా అత్యంత ప్రేరణనీయమైన సేవలను అందించారని, వీరి ధైర్యసాహసాలు, నైపుణ్యం భారత సైన్యంలో నూతన తరం మహిళలకు ప్రేరణకు ప్రతీకగా నిలుస్తున్నాయని కొనియాడారు. గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన అనేకమంది యువకులు భారత సైన్యంలో సేవలందిస్తూ దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ధైర్యం, త్యాగస్వభావం, దేశభక్తి అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ ఘన విజయాన్ని సాధించడంలో భాగస్వామ్యమైన ప్రతి సైనికుడికి, అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే వీరులకు వినమ్ర వందనాలు అర్పించారు.

## గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శేష శయనా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరుమల ప్రసాద్



**గిద్దలూరు పెన్ పవర్ మే 8**

గిద్దలూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరుగగా అధ్యక్షులు గా పాలుగుళ్ళ నాగ శేష శయనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఆవులమంద తిరుమల ప్రసాద్, కోశాధికారిగా ముత్తుముల రంగారెడ్డి, ఉప కార్యదర్శి గా మోడీ పిచ్చయ్య, లైబ్రేరియన్ గా ఎమ్మె రైడర్ బాబు, స్పోర్ట్స్ , కల్చరల్ కార్యదర్శి గా పాలుగుళ్ళ విజయ్ కుమార్ రెడ్డి, మహిళా కార్యదర్శి గా బుస్సా సంధ్యా రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగగా ఉదయగిరి మల్లికార్జున రావు పైన బొడ్డు ప్రకాష్ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో బొడ్డు ప్రకాష్ కు 33 ఓట్లు రాగా, ఉదయగిరి మల్లికార్జున రావు కు 10 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పిడతల రాజశేఖర్ రెడ్డి వ్యవహారించారు. ఎన్నికల తదనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీకి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## ఊరుసు మహోత్సవంలో పాల్గోన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మే 8**

గిద్దలూరు పట్టణం, హోసన్నా మందిర్ రోడ్డులో శ్రీ హాజరత్ మౌలాలి స్వామి వారి ఊరుసు మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, బొజ్జా రంగనాథ్, అబ్బు ఓబయ్య, ఓ వెంకటయ్య, సాగనబోయిన శ్రీనివాసులు, రంగస్వామి, తదితరులు పాల్గోన్నారు.

## మీ కోసం కార్యక్రమం 13వ తేదీకి మార్పు




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 08**

జిల్లా రివ్యూ కమిటి మీటింగ్ ( డిఆర్సీ సమావేశం ) సోమవారం 12వ తేదీన జరగనున్నందున ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరగవలసిన "మీకోసం" కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. సదరు మీకోసం కార్యక్రమాన్ని 13వ తేదీన మంగళవారానికి మార్చినట్లు తెలిపారు. కావున, జిల్లాలోని ప్రజలందరూ 13వ తేదీ మంగళవారం రోజు జరుగు మీకోసం కార్యక్రమమును వినియోగించుకోనవలసినదిగా కోరారు.

## పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ్ళకు ఎమ్మెల్యే ఉగ్ర ఆహ్వానం

**పీసీపల్లి పెన్ పవర్ మే 8**

ఈనెల 16న జరిగే పాలేటి గంగమ్మ తిరునాళ్ల సందర్భంగా పోతవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ వెలుగులతో ఏర్పాటు చేయనున్న తడిక ప్రభను అత్యంత వైభవంగా ఏర్పాటు చేయనున్నట్లు మురుగుమ్మి ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్, పోతవరం గ్రామానికి చెందిన రావి రాజా తెలిపారు. కనిగిరి తేదేపా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి తప్పక హాజరుకావాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం





**దొనకొండ మే 8 పెన్ పవర్**

మండలంలో ఆరవల్లిపాడు గ్రామం లో బ్రహ్మంగారి దేవస్థానం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి... టీడీపి నాయకులు ఏర్పాటు చేసిన విధ్యుత్ ప్రభల పై మరియు కోలాట ప్రదర్శన కార్యక్రమం లో పాల్గొని ప్రసంగిచిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, టిడిపి నాయకులు వీరపనేని వెంకన్న చౌదరి తదితర నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డా లక్ష్మీ మాట్లాడుతూ...తెలుగుదేశానికి అండదండగా ఉన్న ఆరవల్లిపాడు గ్రామ ప్రజల అభిమానాన్ని మర్చిపోను. మీ కుటుంబ బిడ్డగా, మీ ఆడబిడ్డగా, మీ తోగుట్టుగా నన్ను ముందుండి నడిపిస్తు... నాకు బలాన్ని చేకూర్చారు. మీ ఆదరాభిమానాన్ని నేను మర్చిపోను నీకు నేను ఎప్పుడూ అండగా ఉంటాను. దొనకొండను అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు కట్టుబడి పని చేస్తాను. వలసలను నివారిస్తాను. ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తాను. అందులో భాగంగానే సోలార్ పార్కు ఈ ప్రాంతానికి త్యాగలిగాం. మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతో పాలన సాగిస్తున్నారు. అదే స్ఫూర్తి తో నేను నిరంతరం కష్టపడుతున్నాను. మీ అందరి ఆదరాభిమానాలతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానని మాట ఇస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. కార్యకర్తల బలమే నా బలగం కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానుఅని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆరవల్లిపాడు గ్రామం లోని టిడిపి నాయకులు, దొనకొండ మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గం లోని టిడిపి నాయకులు మరియు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేయూత

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల






**గిద్దలూరు పెన్ పవర్ మే 8**

పాడిరైతుల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ అన్నారు. గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల దాణా పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గోన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, వేసవి కాలంలో పాల ఉత్పత్తులు తగ్గకూడదనే ఉద్దేశంతో, పాడి పశువులకు అవసరమైన దాణా ను 50 శాతం సబ్సిడీతో పాడి రైతులకు ప్రభుత్వం అందచేయటం జరుగుతుందని, ప్రతి గ్రామంలో పాడి రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డా. శ్రావణ్, ఏడీ యోగానంద్, ఏవో భాస్కర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాయబ్ రసూల్, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, నంది శ్రీను, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మండల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# రక్తదానం చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన చల్లా అశోక రెడ్డి

**ఇటీవల హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో రోగికి రక్తదానం చేసి ఆఫ్ సెంచరీకి చేరువలో ఉండిన అశోక్ రెడ్డి.**

**గురువారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్లో రోగికి రక్తదానం చేసి హాఫ్ సెంచరీ చేసిన అశోక్ రెడ్డి**

**50 పర్యాయాలు రక్తదానం చేసిన అశోక్ రెడ్డికి అభినందనల వెల్లువ.**

**కొమరోలు పెన్ పవర్ మే 8**

కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్ రెడ్డి ఇప్పటివరకు 50 పర్యాయాలు రక్తదానం చేసి పలువురితో అభినందనలు అందుకున్నారు. చల్లా అశోక్ రెడ్డి బాల్యం నుంచి సమాజ సేవ, పేదల అభ్యున్నతికి పాటుపడుతూ వచ్చారు ఇక రక్త దానం చేయటం ఒక హాబీగా అలవాటు చేసుకున్నారు. ఆ మేరకు ఆయన మేమున్నాం సేవా సమితి ఏర్పాటు చేసి రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు మేమున్న సేవాసమితి ద్వారా రక్తదానం అందిస్తూ అనేకమంది ప్రాణాలను కాపాడుతూ వస్తున్నారు .కాగా వ్యక్తిగతంగా అశోక్ రెడ్డి గత ఏప్రిల్ 8వ తేదీ వరకు 49 మందికి రక్త దానం చేశారు. ఇక హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల అపోలో ఆసుపత్రి లో ఒక మహిళా రోజుకి అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని, అయితే ఆమెకు రక్తం అవసరం ఏర్పడిందని వివరిస్తూ డాక్టర్లు ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీనితో రోగి కుటుంబ సభ్యులు చల్లా అశోక రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించారు. సమాచారం అందిన వెంటనే అశోక్ రెడ్డి గురువారం ఉదయం హైదరాబాదు వెళ్లి జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా రోహికి రక్తదానం చేసి డాక్టర్లు ఆమె ప్రాణాలు కాపాడేందుకు సహకరించాడు. దీనితో అశోక్ రెడ్డి 50 పర్యాయాలు రక్తదానం చేసిన వ్యక్తిగా పేరుపొందాడు. 50 పర్యాయాలు రక్తదానం చేసి అనేకమంది రోగుల ప్రాణాలు కాపాడిన చల్లా అశోక్ రెడ్డిని కొమరోలు మండలం తోపాటు గిద్దలూరు నియోజకవర్గం లోని పలువురు అభినందిస్తున్నారు. పెన్ పవర్ పత్రికా యాజమాన్యం హాట్సాఫ్ చల్లా అశోక్ రెడ్డి అంటూ ప్రత్యేకంగా అభినందించింది.



# మాజీ సర్పంచ్ మానం గురవయ్యను పరామర్శించిన దారపనేని



**పామూరు, పెన్ పవర్,మే8**

మండలం లోని తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం గురవయ్యను గురువారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన గురవయ్య విజయవాడలోని కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి వచ్చారు. దారపనేని, మానం గురవయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై సమాచారం అడిగి తెలుసుకుని ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. మిరియం సుబ్బరాయుడు, దారపనేని నరసింహారావు, మానం వెంగళరావు, బొడ్డు రవి, నాగం నాగరాజు తదితరులు మానం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 8**

అన్నదాత సుఖీభవ పథకానికి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదలైనట్లు ఏఓ ఎం. హేమంత్ భరత్ కుమార్ గురువారం తెలిపారు . సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14,000 కేంద్ర ప్రభుత్వం 6,000 చొప్పున మొత్తం 20,000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుందన్నారు . రైతు సేవా కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ 20.5.25 వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అన్నదాత సుఖీభవ స్కీము నందు ఒక సంస్థకు సంబంధించిన భూములు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు (జిల్లా పరిషత్ చైర్మన్ ,మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ మొదలైన వారు) ఉద్యోగస్తులు ,రిటైర్ అయిన ఉద్యోగస్తులు, ( పదివేలపైన పెన్షన్ తీసుకునేవారు)(4 వ తరగతి ఉద్యోగస్తులు తప్ప) ఆదాయపన్ను చెల్లించువారు, రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వారు( వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆర్కిటెక్స్), నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ( హౌస్ సైట్స్) గా కన్వర్ట్ అయిన రైతుల భూములు (ఒకవేళ రెవెన్యూ రికార్డులో అప్డేట్ అయినా కాకపోయినా) ఈ అన్నదాత సుఖీభవ స్కీమ్ కు అనర్హులని తెలిపారు. వ్యవసాయ,ఉద్యాన, సెరికల్చర్ లో సాగు భూమి వున్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు అవుతారని ఆయన అన్నారు. ఈ డేటా వెరిఫికేషన్ గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ డేటా వెరిఫికేషన్ తర్వాత పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుంది. ఫైనల్ లిస్ట్ మరల గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుంది .వారు ఫేషియల్ ఈ -కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారు. కావున ప్రతి రైతు తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సహాయకులను కలిసి వివరాలను పరిశీలించుకోవాలని మండల తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

**దర్శి మే 8 పెన్ పవర్**

మండలంలోనిచందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ రోజు నూతనముగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ స్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డి ఆర్ సృజన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో లో ఈ రోజు ప్రారంభించడం జరిగింది. డాక్టర్ సృజన మేడం మరియు డాక్టర్ బ్లెస్సి ఈ రోజు 6 మంది కి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ స్ విజయవంతం చేయడం జరిగింది ఈ 6 మంది కి డాక్టర్ బ్లెస్సి . తన సొంత ఖర్చు లతో... పండ్లు, భోజనం లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో... డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ సురేఖ సి హెచ్ ఓ దయమని హెచ్ ఈ ఓ శ్రీనివాసులు స్టాఫ్ నర్స్- ఉషారాణి, పుల్లారావు ల్యాబ్ టెక్నీషియన్- వసంత కుమార్ సుభాషిణి, హాస్పిటల్ సిబ్బంది, పాల్గొన్నారు.






# గిట్టుబాటు ధరకు పొగాకు కొనుగోలు చేయాలి

## - జిల్లా కలెక్టర్‌కు రైతుల విజ్ఞాపన





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 08**

పొగాకు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని త్రోవగుంటలో గల పొగాకు వేలంకేంద్రంను సందర్శించి జరుగుతున్న వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు రైతుల వద్ద నుండి పొగాకు కొనుగోలు విధానాన్ని పరిశీలించి పొగాకు బోర్డు ఆర్ఎం, వేలం నిర్వహణ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ, ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేసారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కౌలు, కూలీ రేట్లు పెరగడం జరిగిందని, గిట్టుబాటు ధరలు లేక పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన అవసరం వుందని, పొగాకు మంచి డిమాండ్ ఉన్నప్పటికీ రైతుల నుంచి కొనుగోలు చేయడం లేదని, రైతులు తెచ్చిన బేళ్లను నోబిడ్ చేయకుండా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి తులసి, ఒంగోలు రూరల్ తహసిల్దార్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుడి మృతి



**పొదిలి, పెన్ పవర్, మే 8**

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం నాడు ఒక ప్రయాణికుడు మృతి చెందారు మరణించిన వ్యక్తి దర్శి మండలం కట్ట సింగనపాలెం కు చెందిన బండారు వెంకటేశ్వర్లు 65 సంవత్సరాలుగా గుర్తించారు ప్రయాణిస్తూ గుండెపోటుతో వెంకటేశ్వర్లు మరణించినట్లు తెలిసింది.

## అలరిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం




**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మే 8**

చంద్రశేఖరపురం పట్టణంలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థుల ఆటల పాటలతో అలరించాయి. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వ పోటీలు, చదరంగ పోటీలు, యోగాసనాలు నిర్వహించారు. గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు ఆధ్వర్యంలో వేసవి శిబిరం నిర్వహించారు. వేసవి శిబిరాల్లో భాగంగా విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పుస్తకాలు చదవాలని సూచించారు విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించుటకు ఈ వేసవి శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు ఉపాధ్యాయులు ఎన్ వెంకట్రామయ్య విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం వ్యాసరచన, వకృత్వ పోటీలు, చదరంగ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కరరావు, ఉపాధ్యాయులు ఎన్ వెంకట్రామయ్య, ప్రమీల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానభాండాగారాలు గ్రంథాలయాలు

**గిద్దలూరు పెన్ పవర్ మే 8**

గిద్దలూరు శాఖ గ్రంథాలయంలో జరగుతున్న వేసవి శిక్షణ తరగతులు విజయవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు గ డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ పేర్కొన్నారు వేసవి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల మేధస్సుకు చక్కగా దోహద పడతాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులుసమ యాన్ని వృధాచేసు కోకుండా గ్రంథాల యావెళ్ళి సమయాన్ని సద్వినియోగం చేసుకుని వేసవి శిక్షణ తరగతులో హాజరై క్యారం బోర్డ్ చెస్ నీతి కథలు డ్రాయింగ్ జనరల్ నాలెడ్జ్ కోషన్స్ యోగా ధ్యానం నేర్పించ టం దిన పత్రికలు చద వటం చదివించటం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన నాయ కుల పేర్లను తెలియ చేయటం నైతిక విలువల గురించి చెప్పటం జరుగు తుందన్నారు ప్రతి రోజూ ఉదయం 8:00గంటల నుంచి 11: 00 గంటల వరకు వేసవి శిక్షణ తరగ తులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకూరాలు యాన్. ప్రసన్న కుమారి విశ్రాంత ప్రధానోఉపా ధ్యాయులు బి.రామి రెడ్డి పారా లీగల్ వాలంటరీ ఏ మధు సుధన్ రావు ఉపాధ్యాయులు జేయం శివ ప్రసాద్. యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఎస్డీ ఫరూఖ్ తది తరులు పాల్గొన్నారు గురువారం నాడు పెద్ద ఎత్తున విద్యార్థులు వేసవి శిక్షణ తరగతుల్లో హాజరయ్యారు వారికి బిస్కెట్స్ పంపిణి చేశారు.




## వెంకటరెడ్డిని పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 8**

కనిగిరి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం వైసీపి పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు గురువారం కనిగిరి లోని కొత్తూరులో వెంకటరెడ్డి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు.రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వింగ్ వైసీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మనేని సుజాత ,మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్ ,రాముురెడ్డి ,ముత్యాల ప్రతాప్ తదితరులు ఉన్నారు .

# పిడుగుపాటు నుంచి కాపాడుకునేందుకు తగు జాగ్రత్త తీసుకోవాలి

**పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు.**

**కొమరోలు, దద్దవాడ గ్రామాలలో ప్రజలకు పిడుగుపాటు పై అవగాహన కల్పించిన ఎంపీడీవో, కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.**

**ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు.**





**కొమరోలు పెన్ పవర్ మే 8**

బంగాళాఖాతంలో ఏర్పడుతున్న ఆవర్తన ద్రోని ప్రభావంతో ఉరుములు మెరుపులతో కురుస్తున్న వర్షాలతో పాటు పిడుగులు కూడా పడే అవకాశాలు ఉన్నాయంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేస్తున్నదని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డిప్యూటీ ఎంపీడీవో దేవరశెట్టి బ్రహ్మయ్య ప్రజలకు వివరించారు .ఆ సందర్భంగా కొమరోలు పట్టణంలోనూ, ద్వారక చర్ల గ్రామంలోనూ పిడుగుల పాటు వలన కష్టనష్టాలను ప్రాణహాని పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ, ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తన ద్రోని ప్రభావంతో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. ఉరుములు మెరుపులతో పాటు పిడుగులు కూడా పడే అవకాశాలు ఉన్నాయని అందువలన ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచిస్తూ హెచ్చరించారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నప్పుడు ఇంటిలో ఉండటం శ్రేయస్కరం అన్నారు. సముద్రం, కొలనులు, సరస్సులు, చెరువుల దగ్గర ఉండే పరిస్థితులు ఏర్పడితే వెంటనే వాటికి దూరంగా ఉండాలన్నారు. రేకు, లోహం కలిగిన నిర్మాణాలకు దూరంగా ఉండాలన్నారు. ఉరుముల శబ్దం వినగానే పొలాల్లో పని చేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశు కాపరులు, గొర్రెలకు కాపరులు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలి. కారు, బస్సు లోపల ఉండేవారు అన్ని డోర్స్ మూసి ఉంచాలి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నప్పుడు మీ మెడ వెనుక జుట్టు నిక్కబొడటం, లేదా చర్మం జలదరింపు ఉంటే మెరుపు పిడుగులు రావడానికి సూచనగా భావించండి .బహిరంగ ప్రదేశాల్లో ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేకుంటే రబ్బరు చెప్పులు ధరించి, చెవులు మూసుకుని, తలను నేలకు తగలకుండా మోకాలి పై కూర్చోవాలని సూచించారు. దీనివలన ఉరుములు మెరుపుల నుండి రక్షణ పొందే అవకాశం ఉంటుందని వారు చెప్పారు. ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు, తలుపులు మూసి ఉంచండి, ఉరుముల శబ్దం ఆగిపోయిన తరువాత కూడా 30 నిమిషాల పాటు ఇంట్లోనే ఉండి రక్షణ పొందాలని వారు వివరించారు. పిడుగు బాధితులను తాకవచ్చు .సత్వరమే వారికి సహాయం అందించండి. పిడుగుపాటు గురైన బాధితులను వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వారి ప్రాణాలు కాపాడేందుకు సహకరించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు .కాగా పిడుగుపాటు సమయంలో తీసుకోవలసిన మరికొన్ని జాగ్రత్తలను కూడా వారు వివరించారు. ఉరుములు మెరుపులు సంభవించినప్పుడు చెట్ల కింద ,చెట్ల సమీపంలో ,టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదు .ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్ వస్తువులు, ఇతర పరికరాలు చార్జ్ ఫోన్లు ,మొబైల్ వినియోగించవద్దని వారు సూచించారు. పిడుగు పడే సమయంలో స్నానం చేయడం, చేతులు కడగటం ,నీటిలో ఉండటం లాంటివి చేయరాదని వారు హెచ్చరించారు. మోటార్ సైకిల్, ట్రాక్టర్లు ,వ్యవసాయ పనిముట్లు, వేలాడుతున్న విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు ,ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలని, వాహనంలో ప్రయాణిస్తున్న వారు లోహపు భాగాలను తాకవద్దని వారు హెచ్చరించారు. ఉరుములు మెరుపులతో వర్షం కురుస్తూ పిడుగులు పడే అవకాశాలు ఉన్నట్లుగా భావించిన వెంటనే ఇంటిలోనే విద్యుత్ సరఫరాను నిలిపి వేసేందుకు మెయిన్ లు ఆఫ్ చేయాలని ,అంతేకాక మొబైల్ ఫోన్లను , స్విచ్ ఆఫ్ చేయటం శ్రేయస్కారమని , టీవీలు, ఫ్రిజ్లు, ఏసీలు తదితర విలువైన విద్యుత్ ఉపకరణాల కనెక్షన్ ను తొలగించడం వలన పిడుగుల పాటు నుంచి వాటిని కాపాడుకోవచ్చని తెలిపారు. అన్నారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్న ప్రాంతాలలోని ప్రజల మొబైల్ ఫోన్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తూ మెసేజ్ లు పంపిస్తున్నదని, అందువల్ల ప్రజలు వాటిని గమనిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు .వేసవి కాలం ముగిసి వర్షాకాలం వచ్చేంతవరకు అకాల వర్షాలు ఉరుములు మెరుపులు సంభవిస్తూ ఉంటాయని అందువల్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడుకోవాలని ఎంపీడీవో మస్తాన్వలి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సూర్యలంక బీచ్‌లో ఇద్దరు మహిళలను కాపాడిన మెరైన్ పోలీసులు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే :**

బాపట్ల సూర్యలంక బీచ్‌లో ఇద్దరు వ్యక్తులు సముద్రంలో స్నానం చేస్తుండగా ఒకసారిగా పెనుతరంగాల వల్ల లోతైన నీటిలోకి కొట్టుకుపోతున్న దుర్గేశ్ దేవి, ఉత్తరప్రదేశ్ కు చెందిన నీషా, వారిని గమనించిన సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, ఆదేశాలతో ఎస్సై నాగ శివారెడ్డి, ఏఎస్ఐ అమరేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ రావు, హోంగార్డ్ నారాయణ, బాపట్ల రూరల్ పోలీస్ వారు, ఈతగాళ్లు వెంటనే స్పందించి వారిని రక్షించి, సముద్ర తీరం ఒడ్డుకు తీసుకువచ్చారు. ప్రాథమిక చికిత్స అందించిన తరువాత వారు సురక్షితంగా ఉన్నారని గుర్తించారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కొరకు రెడ్ క్రాస్ కృషి చేస్తుంది




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 8**

ఆపదలో ఉన్న వారికి రెడ్ క్రాస్ సొసైటీ సహాయం చేసే అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావ్ అన్నారు. గురువారం రెడ్ క్రాస్ వ్యవస్థాపక దినోత్సవం కర్లపాలెం స్థానిక కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డు నాట్ చిత్రపటానికి పూలమాలవేసి రెడ్ క్రాస్ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ యుద్ధంలో క్షతగాత్రులకు, పకృతి వైపరీత్యాల వలన దెబ్బతిన్న వారికి సహాయం చేయడమే రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎం పరమానంద కుమార్, పి .ధనుంజయ్ రావు, బి రాజేష్,జి .వెంకటరెడ్డి. వి. బాబు తదితరులుపాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే







**చీరాల,పెన్ పవర్,మే 08**

చీరాల మండలం పాత చీరాల గ్రామంలో పోలేరమ్మ అమ్మవారు, విమాన శిఖరం, పోతురాజు స్వామివార్ల విగ్రహా ప్రతిష్ట మహోత్సవ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



# నష్టపరిహారం చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే







**చీరాల,పెన్ పవర్,మే 08**

చీరాల మండలంలో ఈనెల 4న భారీ వర్షానికి పిడుగుపడి 5 గేదెలు మృత్యువాతపడ్డాయి. గురువారం గేదెల యజమానులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. పాత చీరాల కొత్తపాలెంకు చెందిన పిట్టు పోతురాజుకు రూ.80వేలు, నాయుడు మనోహర్ రెడ్డి , హరిప్రసాద్ నగర్ శ్రీనివాసరెడ్డి, కొత్తపేటలో మహేశ్వరరావులకు చెరో రూ.50వేల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో , ఎమ్మార్వో మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులకు సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యం

## రైస్ కార్డు సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మే 8**

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైస్ కార్డు సేవలను ప్రారంభించగా, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు మండలం, సంజీవరాయునిపేట గ్రామ సచివాలయంలో ఏపీ ఆన్లైన్ పోర్టల్ లో రైస్ కార్డు సేవలకు సంబంధించిన వెబ్ సైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అర్హులైన పేదలకు రైస్ కార్డులు అందచేయటంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలోని అర్హులైన పేదలకు సంక్షేమం అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రైస్ కార్డు సేవలను నేడు ప్రారంభించడం జరిగిందని, ఈ సేవల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చునని, రేషన్ కార్డులో కొత్త సభ్యుడిని చేర్చుకొవచ్చునని, రేషన్ కార్డులోని సభ్యులను విభజన చేసుకోవచ్చునని, రేషన్ కార్డులో సభ్యులను తొలగించుకోవచ్చునని, చిరునామా మార్పు, ఆధార్ సీడింగ్ వంటి సేవలను ప్రారంభించటం జరిగిందన్నారు, ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా సచివాలయ సిబ్బంది రేషన్ కార్డు సేవల పై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చే విధంగా కృషి చేయాలని, రేషన్ కార్డు సేవలకు సంబంధించిన ప్రతి విషయంలో ప్రజలకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాయబ్ రసూల్, ఎన్ఫోర్స్మెంట్ డీటి రామనారాయణ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మండల నాయకులు నంది శ్రీను, సర్పంచులు, మాజీ సర్పంచులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 8**

సభ్యత్వనమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ కలెక్టర్ జె వెంకట మురళి కి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే డా"చదలవాడ...

**పెన్ పవర్ బ్యూరో నరసరావుపేట మే 8**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని వల్లప్పచెరువు సమీపంలోని జమ్ముల శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లే కోర్టును, గోళ్ళపాడు,ముప్పాళ్ల నందు నూతనంగా నిర్మించిన రాజ్యలక్ష్మి పెట్రోల్ బాంక్ ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. సంతమగులూరు విజయ కన్స్ట్రక్షన్స్ కు శంకుస్థాపన కోటప్పకొండ నందు మేధా ఆర్యణ్యం విల్లాస్ కు శంకుస్థాపనల కార్యక్రమలలో ఆయన పాల్గొన్నారు.అనంతరం కోటప్పకొండలోని త్రికోట మహోత్సవ కార్యక్రమానికి వారి సతీమణి చదలవాడ సుధారాజేశ్వరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి



నేతలు పాల్గొన్నారు.

## నేడే నరసరావుపేటలో ప్రజావేదిక...

**పెన్ పవర్ నరసరావుపేట బ్యూరో మే 8**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజావేదిక) కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం పాల్గొని వారి సమస్యలను శాసనసభ్యులకు తెలియజేసుకోవచ్చు అన్నారు. వారి సమస్యలను పరిశీలించి అతి త్వరలో వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనసభ్యులు కృషి చేస్తానన్నారు.

## వీరయ్య చౌదరి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే










**చీరాల,పెన్ పవర్,మే 08**

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో ముప్పవరపు వీరయ్య చౌదరి సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆయనతో పాటు చీరాల టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్, యువ నాయకులు గౌరీ అమర్నాథ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# మట్టి మాఫియా..!

### పెందూరులో బరితెగ్గిస్తున్న మట్టి మాఫియా ముఠా..!

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం.

### రెవిన్యూ యంత్రాంగం ఎలా స్పందిస్తుందో.. వేచి చూడాలి.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే,08:**
పెడన నియోజకవర్గంలో ఇసుక మాఫియా మరోసారి జూలు విదిలిస్తుంది. నిన్నటి దాకా పెడన నియోజకవర్గ శాసనసభ్యులు ఎక్కడ కూడా గుప్పెడు మట్టి ఇసుక తీయాలన్నా అనుమతులు ఉండాలని అనుమతులు లేకుండా ఎక్కడైనా త్రవ్వకాలు చేపడితే కఠిన చర్య ఉంటుందని హెచ్చరించారు. దీంతో రెవెన్యూ యంత్రాంగం కూడా కొన్ని ప్రాంతాల్లో హడావిడి చేసింది తరువాత ఏమైందో ఏమో కానీ గతంలో లాగానే మాఫియా మరలా వెలుగులోకి వచ్చి ఎక్కడకక్కడ త్రవ్వకాలు చేపడుతున్నాయి కనీసం అటువైపు రెవిన్యూ యంత్రాంగం చూడటానికి కూడా సాహసించటలేదు అంటే ఎంత రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు శాసనసభ్యులు మాత్రం మాఫియాకు ఏ మాత్రం సహకారం అందించేది లేదని తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. ఎవరి అండదండలతో మాఫియా మరోసారి వెలుగులోకి వచ్చి త్రవ్వకాలు చేపడుతున్నాయో అర్థం కాని ప్రశ్నగా మారింది పెడన నియోజకవర్గంలో కానీ ఎవరు సహకరించిన సహకరించకపోయినా మా పని ఆపేది లేదంటూ పెడన నియోజకవర్గంలో మాఫియా దూసుకు వెళుతుంది పెద్ద ఎత్తున టిప్పర్ల సహాయంతో బయటకు తరలిస్తున్నారు పోలీసు రెవెన్యూ యంత్రాంగం మాత్రం మాకేమి తెలియదు. అన్నట్టుగా ఎవరిస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అక్రమ త్రవ్వకాలను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు కానీ అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూద్దాం..."

మరిన్ని వివరాలు పెన్ పవర్ సంచికలో..

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

### స్వయంసహాయక సంఘాల మహిళల సంక్షేమానికి

## కూటమి ప్రభుత్వము ప్రత్యేక కార్యాచరణ

### చేపట్టినది అని ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 8:**
కర్లపాలెం మండలం స్టానిక మండలసమాఖ్య కార్యాలయం. వి.ఓ.ఎ లకు వార్షిక జీవనోపాదుల రునప్రణాలికపై శిక్షణా కార్యక్రమం నిర్వహించటము జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఎం.పి.డి.ఓ గారు మాట్లాడుతూ ప్రతి కుటుంభము లో ఒక మహిళా వ్యాపారవేత్త లేదా పారిశ్రామిక వేత్త ను చేయటమే లక్ష్యముగా ప్రభుత్వము పనిచేస్తుందని వివరించారు ప్రభుత్వ మన్ననలు పొందిన మహిళాసంఘాలు పి.4 బంగారు కుటుంభాలను పేదరికమునుండి బయటికి తీసుకురావటం లో తమవంతు సహకారము అందించాలని కోరారు. ఎ.పి.ఎమ్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ పేదరిక నిర్మోలనా సంస్థ సూచనలమేరకు కూటమి ప్రబుత్వ కలను నిజముచేయటానికి ప్రత్యేక స్వయంసహాయక బృందాలద్వా వినూత్న పద్దతిలో 13500 కుటుంభాలకు జీవనోపాదుల వార్షిక ప్రణాళిక చేయటము జరిగినది అని ఏ నేలలో ఏ కార్యక్రమానికి ఎంత ఋణము అవసరమవుతుంది ఎలాంటి శిక్షణలు కావాలి వ్యవసాయ ,వ్యవసాయేతర ,వ్యాపార ,పారిశ్రామిక రంగాలలో మక్కువ ఉన్నవారిని గుర్తించటము జరిగినదని వీరికి 12 వతెదీనుండి మండలములో కమ్యునిటీ కో ఆర్డినేటర్ బృందము లు మైక్రోక్రెడిట్ ప్లాన్ చేయటము ద్వారా వారిఅవసరాలుకు తగ్గట్లు అవసరమైనంత మొత్తము పొదుపులు ,శ్రీనిధి ,వున్నతి ,పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ , స్టాండ్ ఆఫ్ ఇండియా ,ఎం.ఎస్.ఎం.ఈ బ్యాంకు అనుసందాన రుణ ప్రణాలిక రూపొందించి జీవనోపాది అవసరాలుకు అవసరమైన మొత్తము అందించి సంఘాలు మైక్రో ఫైనాన్సు బారినపడకుండా చూడటము జరుగుతుందని .అలాగే వారి కి వివిధ శిక్షణలు ఇచ్చి ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక ,వ్యాపార వేత్తగా చేసి తలసరి ఆదాయము పెంచటము ద్వారా ప్రభుత్వ కల నిజము అవుతుందని వివరించారు .ఈ కార్యక్రమం లో మండలసమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి ,అకౌంటేంట్ లక్ష్మి ,వి.ఓ.ఎ లు పాల్గొన్నారు.

# విజన్ - 2047 లక్ష్యంగా అడుగులు

### స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో మేము సైతం

### మాచర్లలో 200 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్

### 5 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**పెన్ పవర్ బ్యూరో మాచర్ల మే 8**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు విజన్ - 2047 కల సాకారంకాబోతుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల రూరల్ మండలం, రాయవరం శివారులో ఉన్న ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన కార్పోరేషన్ ( ఏపీఐఐసీ ) భూముల్లో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొని, వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు 7 కోట్లతో మౌలిక వసతుల పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన అవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఏపీని పారిశ్రామీక హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతున్నారని వివరించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ విండో సిస్టం తీసుకొచ్చి.., అనుమతులను సరళీకృతం చేశారని ఆయన చెప్పుకొచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని.., స్వయం ఉపాధి రంగాల్లో ఔత్సాహికులు శ్రద్ధ చూపాలని కోరారు. 2018లో నియోజకవర్గంలోని రాయవరం వద్ద 200 ఎకాలను పరిశ్రమల శాఖకు భూములు కేటాయిస్తే.., జగన్ రెడ్డి హయంలో పట్టించుకున్న దాఖలాలు లేవు అని వాపోయ్యారు. అలానే గతంలో రాజకీయ కల్మషంతో మాచర్లలో అరాచక పాలన రాజ్యమేలిందని.., అందుకే పరిశ్రమలు స్థాపించేందుక పారిశ్రామికవేత్తలు ముందుకు రాలేదని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే లక్ష్యంగా మేము సైతం భాగస్వాములుగా ముందుకు అడుగులు వేస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు.

5 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి..!

రాయవరం ఇండస్ట్రీయల్ పార్క్ లో పరిశ్రమలు నెలకొల్పేందుకు సంబంధించిన అనుమతుల ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతుల కోసం ముందస్తుగా నిధులు రూ. 7 కోట్లు, తరువాత మరో 9 కోట్లను ప్రభుత్వం కేటాయింపులు చేసిందని ఆయన పేర్కొన్నారు. రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన పనులు శర వేగంగా జరిగేలా అన్నీ రకాల చర్యలు తీసుకుంటునట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పేందుకు రిజిస్ట్రర్ అయ్యారని.., త్వరలో పరిశ్రమల స్థాపనకు అడుగులు పడనున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామికవాడలో పెద్ద ఎత్తున పరిశ్రమలను స్థాపించి.., ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా మరో 3 వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ డాక్టర్ ఎంఎల్ నరసింహారావు, ఏపీఐఐసీ డిప్యూటీ మేనేజర్లు మధు, కృష్ణమోహన్, తహశీల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, రాయవరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు బజార్లో వినియోగదారునికి అవగాహన కల్పిస్తున్న తూనికలు, కొలతల శాఖ అధికారులు...

**పెన్ పవర్ బ్యూరో సత్తెనపల్లి, మే 8**
తూనికలు, కొలతల శాఖ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గల రైతు బజార్ లో వినియోగదారులకు మరియు వర్తకులకు లీగల్ మెట్రోలజీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రోలజీ సత్తెనపల్లి ఇన్స్పెక్టర్ షేక్ సైదా మాట్లాడుతూ... వినియోగదారులు కూరగాయలు ఇతరత్రా కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన తూకం ప్రకారం విక్రయించాలని, అందుకు వాడేటువంటి కాటాలను ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న స్టాంపింగ్ కు పంపించి తప్పనిసరిగా రసీదు పొందాలని తెలిపారు. పల్నాడు జిల్లా వినియోగదారుల సంఘం( ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ) జిల్లా సెక్రెటరీ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మాట్లాడుతూ.... వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఖచ్చితమైన తూకం అడిగే హక్కు వినియోగదారునికి ఉందని, తూకాలలో తేడా ఉంటే సంబంధిత అధికారులకు గాని, వినియోగదారుల సంఘం వారికి గాని ఫిర్యాదు చేసే హక్కు వినియోగదానికి ఉందని అన్నారు. అదేవిధంగా కాటాలు స్టాంపింగ్ చేసి ఉన్నాయో లేదో పరిశీలించుకునే హక్కు వినియోగదారునికి ఉందన్నారు. అనంతరం రైతు బజార్లో వ్యాపారం నిర్వహిస్తున్న వర్తకులకు, వినియోగదారుకు వస్తువులు కాటా వేసే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి వినియోగదారుల సంఘము ( ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ) ప్రతినిధులు వనమా నాగేశ్వరరావు,ఆవుల మంద కమలాకర్, కొప్పురావూరి కాశీ వెంకట సుబ్బారావు, లీగల్ మెట్రాలజీ సిబ్బంది ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# వీరయ్య చౌదరి మరణం పార్టీకి తీరని లోటు

### దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మే 8**

వీరయ్య చౌదరి మరణం పార్టీకి తీరని లోటని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గం అమ్మనబ్రోలు గ్రామంలో బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దశదినకర్మ కార్యక్రమం బుధవారం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వీరయ్య చౌదరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నాగేశ్వరరావు వెంట నివాళులర్పించిన వారిలో చల్లా శ్రీనివాసరావు తదితరున్నారు.

# కోవిలంపాడులో సింగిల్ ట్రాన్స్ఫారం పేలి గేదె మృతి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మే 8**

సింగిల్ కరెంటు ట్రాన్స్ఫారం హై వోల్టేజ్ రావడంతో గేదె మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామం లోని ఎస్ టి కాలనీలో జరిగింది. అందిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన డోలా తిరుపతి నారాయణకు చెందిన గేదెలను అతని స్థలంలో కట్టేసి మేపుకొనుచున్నారు. కాలనీలో రెండు రోజుల నుండి విద్యుత్తు లేదు. అనుకోకుండా సింగిల్ ట్రాన్స్ఫారంకు హై వోల్టేజ్ వచ్చి విద్యుత్ సరఫరా కావడంతో మేతమేస్తున్న గేదే షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందిందని బాధితులు తెలిపారు. మృతి చెందిన గేదే సుమారు రూ.50,000/-విలువ ఉంటుందని తెలిపారు. గేదెలను మేపుకొని జీవనాధారం పొందుతున్నామని గేదె చనిపోవడంతో జీవనాధారం కోల్పోయామని ఆర్థికంగా నష్టపోయామని, గేదలిచ్చే పాలను ఆధారంగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని, గేదె మృతితో జీవనం పోయిందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. విద్యుత్ సిబ్బంది నారాయణను వివరణ కోరగా ఒక్కసారి హై వోల్టేజీతో విద్యుత్ సప్లై కావడంతో గేదె మృతి చెందిందని అన్నారు సింగిల్ ట్రాన్స్ఫారం పేలి కాలిపోయిందని గ్రామస్తులు తెలియపరచగా వెంటనే వచ్చి సింగిల్ ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్తు సప్లై చేశామని తెలిపారు.

# నేడు ఒంగోలులో జరిగే ఏపీటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 8**

నేడు ఒంగోలులో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ చంద్రశేఖరపురం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జేఎస్ ఆనందబాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు ఉండే విధంగా మోడల్ పాఠశాలలు లేదా బేసిక్ ప్రైమరీ స్కూల్స్ మాత్రమే ఉండాలని, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను కొనసాగించాలని, చంద్రశేఖరపురం మండలంలోని అన్ని యూపీ స్కూల్స్ ను కొనసాగించాలని,1 నుండి 5వ తరగతులు హై స్కూలుకు అనుసంధానం చేసే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

# కోవిలంపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షునిగా అమడసాని బాలకేశవరెడ్డి







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 8**

చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షునిగా అమడసాని బాల కేశవరెడ్డి, ఉపాధ్యక్షునిగా షేక్ ఖాజావలి ప్రధాన కార్యదర్శిగా కాలువ శాలిం, గ్రామ కమిటీని మరియు బూత్ కన్వీనర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనముగా ఎన్నికైన గ్రామ కమిటీలోని సభ్యులు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తల సమస్యలను పరిష్కరానికి కృషి చేయాలని తెలిపారు. నూతనముగా అధ్యక్షునిగా ఎన్నికైన బాల కేశవరెడ్డిని స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందించారు ఈకార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, అట్లూరి రామకృష్ణంరాజు, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, నన్నసాని యయాద్రి, షేక్ నాయబ్ రసూల్, చావా చంద్రశేఖర్ , విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాల కాశయ్య, ఖలీల్, యూనిట్ ఇంచార్జి లు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య,కాలువ నరసయ్య , షేక్ ఖాజావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడికి పీహెచ్‌డీ డిగ్రీ



**కందుకూరు పెన్ పవర్, మే 8**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈ.ఈ.ఈ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ ఆరిఫ్ విద్యుత్ పంపిణీ వ్యవస్థల విద్యుత్ నాణ్యత మెరుగుదలపై పరిశోధనలు చేసి పీహెచ్‌డీ డిగ్రీ సాధించారు. ఆయన పంజాబ్ రాష్ట్రం ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుంచి మెటా హ్యూరిస్టిక్ సాంకేతికాలతో పంపిణీ వ్యవస్థలలో పంపిణీ యెరుకల సరైన వినియోగం ద్వారా పవర్ క్వాలిటీ మెరుగుదల అనే అంశంపై పరిశోధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ ఆరిఫ్ మే 8న యూనివర్సిటీ నుంచి తన పీహెచ్‌డీ ప్రొవిజనల్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు. మా కళాశాల అధ్యాపకులు పరిశోధనల వైపు ముందుకు వెళ్లేందుకు నిరంతరంగా ప్రోత్సాహం అందిస్తోంది. ఇది విద్యా నాణ్యత మెరుగుదలకు దోహదపడుతుంది అని అన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరిఫ్ పరిశోధన సమయంలో 5 అంతర్జాతీయ జర్నల్ పబ్లికేషన్లు, 3 అంతర్జాతీయ కాన్ఫరెన్సులు, 1 పెటెంట్ నమోదు చేయడం విశేషం. ఇది వ్యక్తిగతంగా ఆయన విజయమే కాకుండా, సంస్థ ప్రతిష్టను కూడా పెంచుతుంది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ ఆరిఫ్ సాధించిన విజయం ఇతర అధ్యాపకులకు ఆదర్శంగా నిలుస్తుంది. విద్యా రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మా దృష్టిని ఇది బలంగా ప్రతిబింబిస్తోంది అని అన్నారు. ఆరిఫ్ తన పరిశోధనకు సహకారం అందించిన గైడ్‌గా డా. సురేష్ కుమార్ సుదబత్తుల, కో-గైడ్‌గా డా. సచిన్ మిశ్రాకు మరియు ప్రకాశం కళాశాల యాజమాన్యానికి ఆరిఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆరిఫ్ విజయం తెలిసిన వెంటనే వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, ఆర్ అండ్ డి డీన్ యం. లక్ష్మణ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# ఈ నెల20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### కందుకూరు నియోజకవర్గం సిఐటియు పిలుపు



**కందుకూరు పెన్ పవర్,మే8:**

కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాపిత సమ్మెను కందుకూరు నియోజకవర్గం లో జయప్రదం చేయాలని గురువారం కందుకూరు సుందరయ్య భవన్లో జరిగిన సిఐటియు ముఖ్యుల సమావేశంలో పిలుపు నిచ్చారు. సందర్భంగా కార్మిక సమ్మె ఎందుకు? అనే బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో, సిఐటియు జిల్లా కార్యదర్శులు, జి వెంకటేశ్వర్లు, ఎస్ కే సల్మా, జిల్లా నాయకులు, ఎస్ ఏ గౌస్, జి వి బి కుమార్, సిఐటియు గుడ్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు, ఎస్.కె పద్మజ, కొట్టే వెంకయ్య, రాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 హక్కులను రద్దు పరచి, 4 లేబర్ కోడ్లను విధించడం వలన, కార్మికులు బలైపోతున్నారని, వెంటనే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. కార్మికుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పనికి తూట్లు పొడుస్తున్నారని, దీనిని సాధించుకోవడం కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం, 13వ తేదీన కందుకూరులో నియోజకవర్గస్థాయి సదస్సును జయప్రదం చేయాలని, 15 16 తేదీలలో కందుకూరు నుండి ప్రారంభమయ్యే జిల్లా జాతను జయప్రదం చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సదస్సులో, సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు కార్మిక సంఘాలు పాల్గొంటారని, అందరూ కూడా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం తీర్మానించారు.

# భారతీయుడుగా నేను గర్వపడుతున్నాను



**పామూరు, పెన్ పవర్, మే 8**

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు జరుగుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని మండల కోప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఖాజా నాయబ్ రసూల్ మాట్లాడుతూ పహల్గావ్ ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాద శిబిరాలను. మట్టు పెట్టిన మన భారత అవిధ దళాల సైనికులకు వేల వేల అభినందనలు అని ఆయన అన్నారు. భారత అవిధ దళాల సైనికుల ధైర్య సహాసాలకు మెచ్చుకున్న భారత ప్రజలు మేము మీ వెంటే అంటున్నారు. ఈ ఆపరేషన్ లో కల్నత్ సోఫియా ఖురేషి మరియు కమాండర్ వ్యోమి కాసింగ్ పాల్గొని భారతదేశ సమైక్యతను చాటి చెప్పారని ఆయన అన్నారు. ఇలాంటి సందర్భములో కేంద్రప్రభుత్వానికి అన్ని పక్షాల మద్దతు ప్రకటించవలసిన అవసరముందని ఖాజా నాయబ్ రసూల్ తెలిపారు.

# శరవేగంగా అనివేటి మండప నిర్మాణ పనులు

**కందుకూరు పెన్ పవర్, మే 8**

శ్రీ అంకమ్మ తల్లి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న అనివేటి మండప నిర్మాణ పనులు వేగవంతంగా చేస్తున్నట్లు ఆలయ శిల్పి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో తయారు చేస్తున్న యాలి స్తంభాలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు శిల్పి శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. 12 అడుగుల యాలిస్తంభం అద్భుతంగా ఉందని కోటేశ్వరరావు తెలిపారు. 6 యాలీ స్తంభాలు పూర్తికావస్తున్నట్లు శిల్పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఖరీఫ్ కు ముందే సాగునీటి కాలువలు క్లీన్ చేయాలి...!

- వర్షాలు రాకముందే జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలి
- నిర్లక్ష్యానికి గురైన సాగునీటి కాలువలు..
- ఖరీఫ్ లో ఆఖరు ఎకరానికి మీరు అందాలి
- నైరుతికి ముందే కాలువల్లో గండ్లు పూడ్చాలి..
- వేసవిలోనే షట్టర్లకు మరమ్మతులు చేపట్టాలి
- జంఝావతి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్, మే -08:** ఖరీఫ్ కి ముందే సాగునీటి కాలువలు క్లీన్ చేయాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మండలం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు పార్వతీపురం పట్టణ సమీపంలోని కొత్తవలస- గోపాలపురం గ్రామాల మధ్య ఉన్న జంఝావతి కాలువను పరిశీలించారు. కాలువ మొత్తం పూడికలతో నిండిపోయి, పిచ్చి మొక్కలు, తుప్పలు, డొంకలు, గుర్రపు డెక్కలు తదితర వాటితో కాలు కనిపించే పరిస్థితి లేకపోవటం చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. పరిస్థితి చూస్తే గత కొన్ని ఏళ్లుగా కాలువ క్లీన్ చేసే పరిస్థితి లేనట్లుందన్నారు. పూర్తిగా జంగిల్ తో నిండిపోయిన కాలువలో నీరు ఎలా ప్రవహిస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే కాలువను క్లీన్ చేసే పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత శాఖ చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రతి ఏటా రైతులు కాలు నీరు పొలాలకు అందటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా చివారు పొలాలకు నీరు అందుకు పోవటానికి కాలువల్లో పూడిక తీత పనులు, జంగిల్ క్లియరెన్స్ చేపట్టక పోవటమే అన్నారు. ఈ నెలాఖరుకు నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షాలు ప్రారంభమైతే కాలువల్లో పూడిక తీత పనులు ఏ విధంగా చేపడతారన్నారు. జంఝావతి కాలువతోపాటు తోటపల్లి కుడి, ఎడమ ( బ్రిటిష్ కట్టడాలు ) కాలువలు, వెంగళరాయ కాలువలు ( సీతానగరం మండలంలో ), పెదంకలాం అక్విడేట్ కాలువలు, రావాడ గెడ్డ కాలువలు తదితర కాలువల్లో పూడుకు తీత పనులు, జంగిల్ క్లియరెన్స్ పనులు, కాలువల్లో గండ్లు పూడ్చే పనులు, షట్టర్లు ఏర్పాటు, మరమ్మత్తులు చేపట్టే పనులు తక్షణమే చేపట్టాలన్నారు. వేసవిలోనే నైరుతి రుతుపవనాలు రాకముందే అవసరమైన పనులు చేపట్టి సాగునీటి కాలువల్లో నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా జోరుగా ప్రవహించి ఆఖరి పొలానికి కూడా నీరు అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## రింతాడ పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 8:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోడం జరిగింది.గురువారం నాడు రింతాడ గ్రామంలో జరిగిన సమావేశంలో పంచాయితీ నాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ కమిటీ అధ్యక్షులు గా వాడేలు పాండురాజును, ఉపాధ్యక్షులుగా సాగిన రామరావును, ప్రధాన కార్యదర్శులుగా సెగ్గే సంజీవరావు,మొట్టడం శరభన్న దొర ను అలాగే కోశాధికారి గా రాజపు రాజును మరియు కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా జల్లి లక్ష్మమ్మ, సాగిన చిన్నయ్య పాడల్, కిల్లో సింహాచలం, తగ్గి శ్రీరాములు, మడపల లక్ష్మి, సోమేల లోవకుమారి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.కె.వీధి మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ,పంచాయితీ నాయకులు పాల్గొన్నారు.

## ' నవధాన్యాలు సాగు -నేలతల్లి బాగు.

- పీ.ఎం.డీ.ఎస్.నవధాన్యాల బ్యాగుల.తయారీ.



**గుమ్మలక్ష్మీపురం. మే 8.పెన్ పవర్.** ఇరీడి గ్రామంలో రైతు సేవ కేంద్రం ఆర్.ఎస్.కె వద్ద జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి.పి షణ్ముఖ రాజు.మరియు మండల వ్యవసాయ అధికారి.సిహెచ్ ప్రసాద్. ఆధ్వర్యంలో ' నవధాన్యాలసాగు – నేలతల్లి బాగు.అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ. పి.ఎం.డి.ఎస్ నవధాన్యాల 300 బ్యాగులు. మరియు ప్రత్తి పంటకు 100 బ్యాగులను తయారీ చెయ్యటం జరిగిందని. మరియు
ఈ నవ ధాన్యాలు వరి పంటకు ముందు తేలికపాటి దుక్కులు వేసుకొని, ఈ నవధాన్యాలు ఎకరానికీ 12 కేజీలు చొప్పున వేసుకోవడం వల్ల, నేలలో గల సూక్ష్మజీవులు వృద్ధి చెందటానికి, అన్ని రకాల మొక్కల వేర్లు భూమిలోకి వెళ్ళటం వల్ల నేల గుల్లభారి నేలలో నీటి సంగ్రహణ శక్తి పెరిగి వర్షాభావ పరిస్థితుల్లోను పంటల సాగుకు అనువైన వాతావరణాన్ని ఏర్పడుతుందని, అలాగే. ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెందుతాయని.ప్రతి ఒక్క రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తే మన ఆరోగ్యాలు, భూమి తల్లి బాగుంటాయని వారు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో ఎం.టి.ఎల్.వై.గణేష్ శరత్ చంద్ర, వి.ఏ.ఏ.ఏ శివ. మరియు ఏం.టీ లు.ఎల్ నరసింహ,జె నిర్మల దేవి, డిల్లేశ్వర రావు, పరశు రాం, వెంకటేష్, శ్రీవాణి, శ్రీహరి, ఊర్వశీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన





- దాతల నుంచి 149 యూనిట్ల రక్తం సేకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
- రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీఆర్వో భవానీ శంకర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 08 :** జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులతో పాటు మొత్తం 149 మంది దాతలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గురువారం వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడె క్రాస్ సొసైటీలు జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో, జిల్లా పరిషత్ కూడలిలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వేర్వేరుగా శిబిరాలు ఏర్పాటు చేశాయి. రక్తదాన ఆవశ్యకతను తెలుపుతూ జిల్లా కలెక్టర్ పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కలెక్టరేట్ శిబిరంలో 143 మంది, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆరుగురు రక్తదానం చేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఆదిలీల ఫౌండేషన్, కలెక్టరేట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్ అందరిలో స్ఫూర్తినింపారు.
కార్యక్రమంలో ఇండియ్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రవికుమార్, రావు, ఆదిలీల ఫౌండేషన్ ప్రతినిధి ఆదినారాయణ రాజు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, వైద్యాధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ సంఘీభావ,విజయోత్సవ ర్యాలీ






**గాజువాక:పెన్ పవర్,మే08:**పాతగాజవాక కూడలిలో బాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కి సంఘీభావ, విజయోత్సవ ర్యాలీ జరిగింది. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ఆడపడుచుల నుదుట కుంకుమ బొట్టు తుపాకీతో తుడిచేసిన ఉగ్రవాదులను అంతమొందించేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రదాని మోదీ నాయకత్వంలో పాకిస్తాన్ మరియు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీరులో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంటకు భారత త్రివిధ దళాలు వైమానిక దాడులు జరిపి తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయని అన్నారు. వైమానిక దాడులకు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా కురేషి,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మహిళలు కావడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం అన్నారు. భారత దేశంలో ఉన్న నూట నలభై కోట్ల మంది భారతీయులు ప్రధాని మోదీ , సైనికుల వెంటే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, కృష్ణంరాజు, బొండా యల్లాజీరావు,రోహిణి, పావని, అనిత,మాజీ సైనికులు రౌతు గోవింద్, నాగేశ్వరరావు, ములకలపల్లి ప్రకాష్,
హిందూ ధర్మ పరివార్ సంతోష్, బాస్కరబట్ల ప్రసాద్ శర్మ, కృష్ణారెడ్డి,రాజశేఖర్, ఈశ్వరరావు,వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి, ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయానికి భూమి పూజ

**గాజువాక : పెన్ పవర్,మే08:**నూతన టిడిపి కార్యాలయం మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు 66వ వార్డు బీసీ రోడ్డు పాత దేవి టాకీస్ ప్రాంగణంలో భూమి పూజను గాజువాక శాసనసభ్యుడు ,ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దంపతులు చేతుల మీ దుగా పార్టీ శ్రేణులు నిర్వహించారుఈ కార్యక్రమంలో వారి సోదరుడు పల్లా శంకర్రావు జీవీఎంసీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ టిడిపి సీనియర్ నాయకులు పిల్లల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో మంచి నీటి కొరత లేకుండా చూడాలి.పంచాయతీ సెక్రటరీలకు ఎంపిడిఓ ఆదేశాలు.



**వంగర పెన్ పవర్ మే 8:** మండలంలోగ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వంగర మండల నూతన ఎంపిడిఓ గాబాధ్యతలు చేపట్టిన ఎస్ రఘునా దాచారిపంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.గురువారం ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శి లతోమండల పరిషత్ సమా సమావేశ మందిరం లో సమావేశాన్నినిర్వహించారు.ఈ స దర్భంగా నసమావేశంలోఆయన ముఖ్యంగా మాట్లాడుతూ మండువేసవిలో ఏ గ్రామంలో కూడా మంచి నీటి సమస్య లేకుండా చూడాలనీ ఆయనసూచించారు.మంచినీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలుచేపట్టాలనిఆయనకోరారు. గ్రామాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకో వలస న బాధ్యత మీ పై ఉందన్నారు.మురుగు కాల్వలు పరిశుభ్రంగా ఉండాలని,అలా ఉన్ననాడు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.అలా ఉన్ననాడు ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. మన మిత్రకంపెయిన్ లో బాగంగా 0 నుండి 5 సంవత్సరాల వయసున్న పిల్లలందరికి ఆధార్ జనరేట్ చేయాలన్నారు.ఈ నెల 21 నుండి 23 వరకు జరుగబోవు స్వర్ణ ఆంధ్ర సంకల్పం కోసం అన్ని సచివాలయలు గ్రామ స్థాయి లో నివేదిక లతో సిద్ధం గా వుండాలని ఆదేశాలు జారీ చేశారు. సిటిజెన్స్, ఈ కె వైసీ, టాక్స్ లు, హౌస్ హెూల్డ్స్ ఆధార్ అసెస్ మెంట్స్ స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో అప్లోడ్, పీ జీ ఆర్ ఎస్ రెడ్రిషల్ తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో
యస్. రఘునాధాచారి, ఈ ఓ పీ ఆర్ డి యస్ గణేష్, మండలంలో 19 గ్రామ సచివాలయాల పంచాయతీ సెక్రటరీలు తదితరులుపాల్గొన్నారు.

## హుకుంపేట సాఫీగా.సర్వసభ సమావేశం.





**హుకుంపేట పెన్ పవర్ మే 8:** అల్లు సీతారామరాజు జిల్లా. హుకుంపేట మండలం. ఎంపీపీ. కూడా రాజబాబు. ఆధ్వర్యంలో. అధికారులు. మరియు నాయకులు.మధ్య. సర్వ సభ సమావేశం సాఫీగా. జరిగింది. ఇందులో పలు అంశాలు. నాయకులు అధికారులకు. తెలియజేయగా. వాటిని పరిశీలన. చేస్తామనిఅధికారులు.వారికి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఆర్గానిక్. పద్ధతిలో. వ్యవసాయం. రైతులతో చేయిస్తున్నారని. అలాగే సబ్సిడీలో విత్తనాలు అందిస్తున్నామని. ఆమె.తెలిపారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను రైతులు అందిరిస్తున్నారని. అని రైతులు వినియోగించుకోవాలని. ఆమె అన్నారు. హుకుంపేట మండలం. బూర్జ. ఎంపీటీసీ. హరి. మాట్లాడుతూ. బూర్జ గ్రామంలో. సుమారు. ఎనబయ్. గ్రామాలు ఉన్నాయని. ఏదైనా అత్యవసర సమయంలో. హాస్పిటల్ కి వెళ్లాలంటే. దూరమవుతుందని. దానివల్ల. అనారోగ్యానికి గురైన వాళ్ళు. ప్రాణాలు పోయే పరిస్థితులు కూడా చాలానే ఉన్నాయని. ఆయన ప్రస్తావించారు. కాబట్టి బూర్జ గ్రామం. ఇటు అరకు వ్యాలీ. ఇటు అనంతగిరి. ఉప్ప. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలకు. దాదాపు 40 నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని. మరియు బూర్జ గ్రామం చుట్టుపక్కల. ప్రజలకు అనుకూలంగా ఉండేటట్టు. బూర్జ గ్రామంలో. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం నిర్మించాలని. ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇదే విషయం మీద. గత కలెక్టర్. సుమిత్. వద్ద కూడా ఈ ప్రస్తావని పెట్టామని. ఆయన అన్నారు. అలాగే గ్రామాల్లో ఈ వేసవిలో మంచినీటి పదవి లేకుండా. చూడాలని అధికారులను. ఎంపీపీ మరియు నాయకులు కోరారు. అలాగే హుకుంపేట మరియు ఉప్ప.ఆరోగ్య కేంద్రం. డాక్టర్లతో మాట్లాడుతూ. మలేరియా మరియు డెంగ్యూ. మరియు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా. ఉండాలి అంటే. ప్రజలకు ఆరోగ్యం మరియు పరిసరాలపై చక్కని అవగాహన ఎంతో అవసరమని వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ. వైస్ ఎంపీపీ. ఎంపీడీవో. మరియు ఏవో. మరియు ఎంపీటీసీలు. గ్రామపంచాయతీ సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

## సురేపల్లి సుజాతను అరెస్టు చేయాలి

**కరీంనగర్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ పై అనుచిత పోస్ట్ పెట్టిన శతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేపల్లి సుజాతను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అధికారులకు బీజేపీ నేతలు పిర్యాదు చేసారు. దేశ భద్రతను, ఆర్మీనీ కించపరుస్తూ సోషల్ మీడియాలో సురేపల్లి సుజాత పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఆమెను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని బీజేపీ మహిళ నేతల ఆందోళన. శతవాహన యూనివర్సిటీ ముందు దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ..

## 2027లో పాదయాత్ర చేస్తా : వైఎస్ జగన్



**విజయవాడ పెన్ పవర్:** 2027లో తాను మళ్లీ పాదయాత్ర చేస్తానని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తెలిపారు. పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, లోక్సభ నియోజకవర్గాల పర్యవేక్షకుల భేటీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకొచ్చే అవకాశం లేదు. వచ్చే ఏడాది పార్టీ ప్లీనరీని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్నాం. ప్లీనరీలోనే పాదయాత్రతో పాటు పార్టీ రాజకీయ వ్యూహ నిర్ణయాలను ప్రకటిస్తాం" అని జగన్ పేర్కొన్నారు.

## జగన్ వ్యక్తిగత కార్యదర్శి, సాక్షి ఎడిటర్ నివాసాల్లో సిట్ సోదాలు

**విజయవాడ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ నాగేశ్వర రెడ్డి, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సిట్ సోదాలు జరిపింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి 11.30 వరకు జరిగిన సోదాలు చేసింది. మర్వోట్కపు. లిక్కర్ స్కాం కేసు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పల కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. బుధవారం నాడు లిక్కర్ స్కాం కేసులో ధనుంజయ్ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్ప ల బెయిల్ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. బెయిల్ డిస్మిస్ చేయడంతో పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

## రూ.5 లక్షలు కట్టాలని కే ఏ పాల్ కు హైకోర్టు సూచన



**విజయవాడ పెన్ పవర్::** పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు విషయంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన పిల్ ను హైకోర్టు విచారించింది. ఆ కేసును సిబిఐ తో విచారణ జరిపించాలని పిల్ లో పాల్ కోరారు. ఆ వ్యాజ్యాన్ని ఆయన సదుద్దేశంతోనే దాఖలు చేశారన్న రుజువు కోసం కోర్టు రిజిస్ట్రీ వద్ద రూ. 5లక్షలు కట్టాలని సూచించింది. ఆ సొమ్ము చెల్లించిన తర్వాతే విచారణ ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

## మంత్రాలయంలో తప్పిన పెను ప్రమాదం కూలిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్..



మంత్రాలయంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూలిపోయింది. అదృష్టవశాత్తు జనం ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. 40 వేల లీటర్ల సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ ను నిర్మించారు. ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ట్యాంక్ నాణ్యత ప్రమాణాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## కూకట్ పల్లి పోలీసు స్టేషన్ దగ్గర చలివేంద్రం

**కూకట్ పల్లి: పెన్ పవర్:** సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిని దృష్టిలో పెట్టుకుని బాలానగర్ డివిజన్ లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు పోలీస్శాఖ, ఎన్జీవోల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని అని పోలీస్ స్టేషన్ ల దగ్గర స్వచ్ఛమైన నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజేష్, ఎస్సైలు, స్వచ్ఛవేద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## మాజీ ఎమ్మెల్యే భర్త, వైసీపీ నేత హత్య కేసు పదకొండు మందికి యావజ్జీవ కారాగారశిక్ష

**కర్నూలు: పెన్ పవర్:** వైసీపీ నేత పత్తికొండ మాజీ ఇన్చార్జ్ చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మొత్తం 16 మంది నిందితుల్లో 11 మంది నిందితులకు యావజ్జీవ శిక్ష విధించింది. ఐదుగురిని నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం.. గురువారం 11 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కర్నూలు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు. మరోవైపు కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు..

# దేశిని కోటి ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు...

**జమ్మికుంట: పెన్ పవర్:** గురువారం రోజున బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందకుంట టెంపుల్ మాజీ చైర్మన్ దేశిని కోటి, ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పేరుతో ప్రత్యేక పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా దేశిని కోటి, మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ అని.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడని పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,.మారెపల్లి బిక్షపతి, ఎలగందుల శ్వేత, శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం.



దిడ్డి రామ్మోహన్. కుదాడి రాజన్న. గుల్లి పూలమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్,ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, సజ్జాద్ మొహమ్మద్, పాతకాల రమేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ శాఖపై జగన్ వి తప్పుడు ప్రచారాలు



**తాడేపల్లి: పెన్ పవర్:** విద్యుత్ శాఖ పై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసేవన్నీ తప్పుడు ప్రచారాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గురువారం మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. యాక్సిస్, బ్రూక్ ఫీల్డ్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాల పై అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం లో సెకీ నుంచి రూ.2.49కి విద్యుత్ కొనుగోలు చేసామనేది పచ్చి అబద్ధమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ట్రాన్స్మిషన్ లాసెస్, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ. 5 పైనే ఖర్చు చేయాల్సి వస్తుందని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యధిక విద్యుత్ వినియోగం జరిగే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు యాక్సిస్ బ్రూక్ ఫీల్డ్ ఒప్పందాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలతో రాయలసీమ ప్రాంతంలో 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం ద్వారా పీక్ అవర్స్ లో కూడా యూనిట్ రూ.4.60కే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి హయాంలో 2022 లో రూ.5.12కు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే.. మా ప్రభుత్వం యూనిట్ విద్యుత్ ను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకున్నామని వివరించారు. 1,700 ఎకరాలను రైతుల నుంచి తీసుకుని వారికి ఏడాదికి రూ.31,000 కౌలు అందిస్తున్నామని అన్నారు. అంతేగాక రాష్ట్రానికి యాక్సిస్ ఎనర్జీ నుంచి 9 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ తన పెట్టుబడులను ఏపీలో పెట్టిందని దీని ద్వారా.. విద్యుత్ కొనుగోళ్లు చేస్తుండటం వల్ల ట్రాన్స్మిషన్ లాస్ లు లాంటివి ఉండవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇటువంటి ఒప్పందాల ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని మంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్ని తరిమికొట్టిన చరిత్ర జగన్ ది అయితే...., పెట్టుబడులు ఆహ్వానించి రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ ఉపాధి కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి గొట్టిపాటి కొనియాడారు.

**షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో దోపిడీ..**

.రాష్ట్రం విడిపోయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ గా మార్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీకి అప్పగిస్తే.... 2019 - 2024 వరకు విద్యుత్ రంగాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో ఒక్క సంవత్సరంలోనే రూ.10,000 కోట్లు ఖర్చు చేసి... ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎఫ్.పీ.పీ.ఐ ఛార్జీల పేరిట వేసిన రూ.20,000 కోట్ల విద్యుత్ భారం ప్రస్తుతం ప్రజలపై పడిందన్నారు. దీనిని కూడా కూటమి ప్రభుత్వం వేసిందని అసత్య ప్రచారం చేస్తూ... బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటన్నింటిపైనా అసెంబ్లీ సాక్షిగా కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయం

వైద్యశాలలు వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వ్యవహరించాలి

పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలి

మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి.....

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**సూర్యాపేట: పెన్ పవర్:** నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావాజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# గాలి జనార్ధన రెడ్డి ఓవర్... నెక్ట్స్ ఎవరు...



**హైదరాబాద్, మే 8 పెన్ పవర్:** ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష పడింది. 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి సిబిఐ కోర్టు తుది తీర్పును వెల్లడించింది. జనార్దన్ రెడ్డితో సహా ఐదుగురిని దోషులుగా నిర్ధారించింది. ఏడు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. అయితే పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ.. పోగేసిన సంపదతో పోలిస్తే ఇది చాలా చిన్న శిక్ష. కానీ భారత శిక్షాస్మృతి ప్రకారం ఆయనకు ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇటీవల సిబిఐ కేసులలో తుది తీర్పు రావడం అరుదు. కానీ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వస్తున్న గాలి జనార్దన్ రెడ్డికి ఈ స్థాయిలో శిక్ష పడడం అనేది నిజంగా షాకింగ్ ఇచ్చే అంశమే. ముఖ్యంగా ఇది గాలి జనార్దన్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి షాకింగ్ పరిణామమే. ఇప్పుడు అందరి చూపు జగన్మోహన్ రెడ్డి సిబిఐ కేసులపై పడింది.గాలి జనార్దన్ రెడ్డిపేరుకే కర్ణాటక బిజెపి నేత. ఆయన ఎప్పుడూ ఏపీ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటారు అని ఒక పేరు ఉంది. జగన్మోహన్ రెడ్డిని తన సొంత సోదరిగా చెప్పుకుంటారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిని తండ్రిగా భావిస్తారు. అయితే ఓబులాపురం మైనింగ్ కేసులు నమోదైన తరువాత గాలి జనార్దన్ రెడ్డి తనకు ఎవరో తెలియదని జగన్ తప్పించుకున్నారు. అయితే సగటు రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి వారిద్దరి మధ్య ఉన్న బంధం తెలుసు. ఓబులాపురం మైనింగ్ అనుమతులు ఏ ప్రభుత్వంలో వచ్చాయి అన్న విషయం కూడా అందరికీ విధితమే. జనార్దన్ రెడ్డి తనకు ఎవరు తెలియదు అన్నంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో మాత్రం లేరు.వాస్తవానికి 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవకపోతే.. గాలి జనార్దన్ రెడ్డితో కలిసి పొలిటికల్ ప్లాన్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పటికే గాలి బ్రదర్స్ యువజన, శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని పెట్టారు. తేడా వస్తే గ్రేటర్ రాయలసీమ ఉద్యమం చేసి.. బళ్లారి ని కూడా కలిపి సొంత రాష్ట్రంగా ఏర్పాటు చేయించాలని ప్లాన్ చేశారు. అయితే 2019లో బిజెపి అజేయమైన శక్తిగా మారింది. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అందుకే గాలి జనార్దన్ రెడ్డి తన పార్టీని బిజెపిలో విలీనం చేశారు. మళ్లీ పార్టీ పెట్టారు. మరోసారి కూడా బిజెపిలోనే విలీనం చేశారు. అయితే ఇప్పుడు బిజెపిలో ఉన్నా.. గాలి జనార్దన్ రెడ్డికి మాత్రం అక్రమ మైనింగ్ కేసులో శిక్ష పడడం జగన్మోహన్ రెడ్డి లాంటి వారికి ఆందోళన కలిగిస్తోంది2011లో అక్రమాస్తుల కేసుల్లో అరెస్ట్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. అత్యంత క్లిష్టమైన కేసుగా సిబిఐ అభివర్ణించింది. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా చివరకు గాలి జనార్దన్ రెడ్డికి శిక్ష తప్పలేదు. ఇప్పుడు జగన్మోహన రెడ్డి అక్రమాస్తుల కేసులో అన్ని కళ్ళ ఎదుట కనిపిస్తున్నాయి. పైగా రాజకీయ ప్రత్యర్థులు స్ట్రాంగ్ అయ్యారు. వారికి కేంద్రం అండదండలు ఉన్నాయి. కచ్చితంగా గాలి జనార్దన్ రెడ్డి కేసును పరిగణలోకి తీసుకుంటే మాత్రం.. జగన్మోహన్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆపరేషన్ సింధూర్... కంటిన్యూ....




**న్యూఢిల్లీ, మే 8, పెన్ పవర్:** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు భారతదేశం ఇచ్చిన సందేశం కేవలం ప్రారంభం మాత్రమే. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్, పీఓకేలో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. ఈ దాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడితో పాకిస్తాన్ దిగ్భ్రాంతికి గురైంది. అయితే, మిషన్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ పై పొంచి ఉన్న ప్రమాదం ఇంకా తప్పలేదని స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ 2.0 లో ఏదైనా జరగవచ్చు.ఉగ్రవాదాన్ని ఆశ్రయించే వారికి ఎలాంటి ఉపశమనం లేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. అయితే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇప్పటికీ మౌనంగా ఉన్నారు. భారతదేశం ఈ చర్య ద్వారా, పాకిస్తాన్ రాజకీయ, సైనిక నాయకత్వంపై ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది.భారతదేశం ఇప్పుడు కేవలం రక్షణ విధానంపైనే కాకుండా దాడి వ్యూహంపై కూడా పనిచేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌కు ప్రతిస్పందనగా మొదట ఉరి, తరువాత పుల్వామా, తరువాత బాలకోట్, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్. ఇదంతా భారతదేశం మారిన సైనిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి, ఉగ్రవాద కర్మాగారం తన నేల నుండి పనిచేయలేమని, దానిని పనిచేయడానికి అనుమతిస్తే ఫలితం కేవలం ఖండించడం మాత్రమే కాదు, బలమైన సైనిక ప్రతిస్పందన కూడా అవుతుంది.ఈసారి పాకిస్తాన్‌ను ఒంటరి చేసే వరకు అంగీకరించబోమని భారతదేశం పూర్తి మూడ్‌లో ఉంది. అదే సమయంలో, బలూచ్‌లు పాకిస్తాన్ ప్రభుత్వంతో ఏమాత్రం సంతోషంగా లేరు. ఇది మాత్రమే కాదు, అక్కడి స్థానిక పోలీసులు కూడా ప్రభుత్వం, సైన్యం చర్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, పాకిస్తాన్ భూభాగాన్ని రెండు భాగాలుగా విభజించడానికి భారతదేశానికి ఇది ఒక సువర్ణావకాశం. ఏదైనా దేశం భారతదేశం వైపు కళ్ళు ఎత్తడానికి ధైర్యం చేస్తే, భారత సైన్యంలోని ప్రతి సైనికుడు మహాకాళుడి ఉగ్ర రూపాన్ని స్వీకరించడం ద్వారా దాని స్వంత భాషలో దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడనే బలమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి పంపుతుంది.బలూచిస్తాన్ పాకిస్తాన్‌కు చాలారోజులుగా కొరకరాని కొయ్యగా మారింది. దానిని ప్రపంచ దృష్టి నుండి దాచిపెడుతుంది. అయితే, ఆపరేషన్ సింధూర్ 2.0 లో, పాకిస్తాన్‌ను ఒకదానికొకటి వేరు చేయడం ద్వారా ఈ బాధాకరమైన అంశాన్ని పరిష్కరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ 2.0 లో 1971 యుద్ధం మాదిరిగానే బలూచిస్తాన్‌ను వేరు చేయడానికి భారతదేశం ప్రణాళిక వేయవచ్చు. దీని వలన ప్రపంచం మొత్తం భారతదేశం శక్తిని గుర్తిస్తుంది. పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న చైనా, టర్కీ వంటి దేశాలు కూడా పూర్తిగా మౌనంగా ఉండిపోయాయి. కాబట్టి పాకిస్థాన్ ప్రజలకు ఈ విషయాన్ని గ్రహించడం చాలా ముఖ్యం.

# ఉగ్రవాదులతో పాకిస్తాన్ ఆర్మీ...

**ఇంత కంటే ఏం కావాలంటున్న భారత్**




**న్యూఢిల్లీ, మే 8, పెన్ పవర్:** పంచ దేశాల్లారా ఇదిగో సాక్ష్యం.. పాకిస్తాన్‌లో సైన్యానికి, టెర్రరిస్టులకు మధ్య ఎలాంటి తేడా లేదనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనం. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు బహిరంగంగా టెర్రరిస్టుల అంత్యక్రియల్లో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దృశ్యం పాకిస్తాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అసలు ముఖం మరోసారి బయటపడింది.పాకిస్తాన్ ఆర్మీకి చెందిన యూనిఫామ్ ధరించిన అధికారులు, టెర్రరిస్టుల అంతిమ యాత్రలో గౌరవంగా నిలబడి ఉండడం, వారి అంత్యక్రియల కార్యక్రమాలలో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సాధారణ సైనికులు పాల్గొనడం కాదు, ఉన్నత స్థాయి అధికారులు కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేస్తూ వారి మృతికి సంతాపం తెలుపుతున్నట్లు కనిపిస్తోంది.టెర్రరిస్టులకు పాకిస్తాన్ ఆర్మీ బహిరంగంగా మద్దతు తెలుపుతున్న ఈ దృశ్యం, అంతర్జాతీయ సమాజానికి ఒక హెచ్చరిక లాంటింది. ఉగ్రవాదంపై పోరాడుతున్నామని ప్రపంచానికి చెబుతున్న పాకిస్తాన్, వాస్తవానికి ఉగ్రవాదులను ప్రోత్సహిస్తోందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఇలాంటి ఘటనలు ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పాకిస్తాన్ ఆర్మీ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు, వారికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు అనేక నివేదికలు వెలువడ్డాయి. అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై పోరాటం గురించి మాట్లాడే పాకిస్తాన్, తెర వెనుక ఉగ్రవాదులకు అన్ని విధాలా సహాయం చేస్తూ వస్తోంది. ఈ వీడియోతో ఆ వాదనలకు మరింత బలం చేకూరినట్లయింది.భారత్ ఎప్పటినుంచో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తోంది. సరిహద్దుల్లో చొరబాట్లు, దాడులు చేయిస్తుంది పాకిస్తాన్ ఆర్మీ శిక్షణ పొందిన టెర్రరిస్టులే అని అనేక సార్లు ప్రూఫ్ లతో సహా తెలిపింది. ఇప్పుడు ఈ వీడియో భారత వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

## గొంతు కోసి మహిళ హత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** చంద్రయాన్ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కేశవగిరి ప్రాంతంలో ఉన్న ఒక ఇంట్లో నుండి మంటలు వస్తుండటం తో స్థానికులు 100 డయల్ చేసి మంటలను ఆర్పగా ఇంట్లో మహిళను గొంతు కోసి కాల్చిహత్య చేసినట్లు తెలిసింది. డివిజన్ నైట్ ఆఫీసర్ బండ్లగూడ ఇన్స్పెక్టర్ గురునాథ్ సంఘటన స్థలానికి చేరుకొన్నారు , సైబర్ క్రైమ్ డీసీపీ కవిత కూడా వచ్చి ఇది హత్య చేసి కాల్చినట్లుఅని నిర్ధారించారు. ఇంట్లో ఉన్న వస్తువులను వెదక గా ఆమె పేరు కేతవత్ బుజ్జి భర్త రూప్ల గా గుర్తించారు ఆమెకు ఒక కొడుకు అతను అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటాడు మహిళ కూలి చేసుకొని బ్రతుకుతుంది అని తెలిసింది సంఘటన విషయం తెలుసుకొన్న చంద్రయాన్ గుట్ట ఇన్స్పెక్టర్ గోపి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గురువారం ఉదయం మరణించారు. అయన మృతి పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. హబ్సిగూడ లోని నివాసానికి వెళ్లి రాజిరెడ్డి పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా ""ఆపరేషన్ చబుత్రా""

**గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు.**

**గోదావరిఖని పెన్ పవర్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ గారి పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగా బయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది. యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పూట బయట తిరుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది. ఆపరేషన్ చభుత్ర లో పట్టుబడిన వారి యొక్క వెహికల్స్ ను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి తెలిపినారు. ఈ యొక్క ఆపరేషన్ చభుత్ర లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు..

## పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించండి...

**గోదావరిఖని ఏసిపి మడత రమేష్.**

**కమాన్ పూర్: పెన్ పవర్:**ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీకి చెందిన స్పందన పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

క్రమశిక్షణతో బాగా చదివి మీ లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. తను చాంబర్లో ఇటీవల ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ అలవాటు ఉందని అన్నారు. యోగ క్రీడల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీ హర్షిని 536, సిహెచ్.ఆశ్రిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.ఆశ్రిత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదెల యాదవ్, ప్రిన్సిపాల్ ఆర్.రవీందర్ రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**కొడిమ్యాల: పెన్ పవర్:**జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామం లో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు , మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.ˇయువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.

గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి.. ఇకపై మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి మూడు ఫార్మాట్ లను ముగ్గురు కెప్టెన్లు నడిపించనున్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం (మే 7) టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకున్న హిట్‌మ్యాన్ వన్డేల్లో కొనసాగుతానని తెలిపాడు. దీంతో రోహిత్ కేవలం వన్డేల్లో మాత్రమే కెప్టెన్సీ చేయనున్నాడు. రోహిత్ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని డిసైడయ్యాడని, అప్పటిదాకా ఫిట్‌గా ఉండేందుకే టెస్టులకు వీడ్కోలు ప్రకటించాడని అతని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో రోహిత్ ను 2027 వన్డే వరల్డ్ కప్ వరకూ కెప్టెన్సీ నుంచి తొలగించే అవకాశాలు దాదాపుగా లేవు. టీ20 క్రికెట్ లో సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్ గా కొనసాగుతున్నాడు. భారత యువ జట్టు సూర్య కెప్టెన్సీలో తిరుగులేని జట్టుగా దూసుకెళ్తుంది. సూర్య వన్డే, టెస్ట్ ఫార్మాట్ లలో ఆడడం లేదు. అతన్ని కేవలం టీ20 ఫార్మాట్ లోనే కొనసాగుతున్నాడు. 2026 టీ20 వరల్డ్ కప్ కు సూర్య కెప్టెన్ గ ఆకొనసాగడం ఖాయంగా కనిపిస్తుంది. టెస్ట్ కెప్టెన్సీని రోహిత్ శర్మ, సూర్య చేపట్టే అవకాశాలు లేవు. దీంతో ఇప్పుడు కొత్త టెస్ట్ కెప్టెన్ ఎవరనే విషయంలో ఆసక్తి నెలకొంది. రోహిత్ రిటైర్మెంట్ తర్వాత వచ్చే నెలలో ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌లో ఇండియాకు కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. జూన్ 20న మొదలయ్యే ఈ టూర్ కోసం సెలెక్టర్లు వారంలో టీమ్‌ను ప్రకటించనుండగా.. కెప్టెన్సీ రేసులో బుమ్రా, రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ ఉన్నారు. ప్రస్తుత వైస్ కెప్టెన్ బుమ్రాకు ఇప్పటికే కొన్ని మ్యాచ్‌ల్లో జట్టును నడిపించిన అనుభవం ఉంది. కానీ, ఫాస్ట్ బౌలర్ కావడం, తరచూ గాయాలు అవుతున్నందున బుమ్రాను ఫుల్‌టైమ్ కెప్టెన్ చేసే విషయంలో సెలెక్టర్లు, బోర్డు పెద్దలు వెనకడుగు వేస్తున్నారు. బ్యాటర్‌గా పంత్‌లో నిలకడ లేకపోవడం ప్రతికూలం కానుంది. ఈ నేపథ్యంలో రాహుల్, గిల్‌లో ఒకరికి పగ్గాలు అప్పగించే చాన్స్ కనిపిస్తోంది. దీంతో భారత క్రికెట్ లో తొలిసారి మూడు ఫార్మాట్లలో ముగ్గురు కెప్టెన్లను చూడబోతున్నాం.

# ప్లే ఆఫ్స్‌కు ముందు ఢిల్లీ సూపర్ ప్లాన్.. బ్రూక్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ కు ముందు కీలక మార్పు చేసింది. ఐపీఎల్ 2025లో సీజన్ లోని మిగిలిన మ్యాచ్ లకు హ్యారీ బ్రూక్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన సెదికుల్లా అటల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ప్రకటించింది. బుధవారం (మే 7) ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్ సెడికుల్లా అటల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్?పై బీసీసీఐ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అర్థాంతరంగా ఐపీఎల్ నుంచి తప్పుకోవడంతో బ్రూక్ పై రెండేళ్ల పాటు ఐపీఎల్?లో ఆడే అవకాశం లేకుండా బ్యాన్ చేసింది. దీని ప్రకారం ఈ ఇంగ్లీష్ యువ బ్యాటర్ 2025, 2026 ఐపీఎల్ సీజన్స్?లో ఆడడానికి వీలు లేదు. వేలంలో ఫ్రాంచైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేసిన తర్వాత.. ఆ ఆటగాడు గాయపడితే తప్ప ఇతర ఏ కారణంతో విదేశీ ఆటగాళ్లు వైదొలిగినా రెండేళ్ల నిషేధం తప్పదని ఐపీఎల్ నియమనిబంధనల్లో స్పష్టంగా ఉంది. ఈ రూల్ విధించిన తర్వాత నిషేధం ఎదర్కొన్న తొలి ఆటగాడు బ్రూక్. దీంతో ఐపీఎల్ తదుపరి రెండు సీజన్ లలో బ్రూక్ స్థానంలో అటల్ కొనసాగనున్నాడు. అటల్ గత ఏడాది కాలంగా ఆఫ్ఘనిస్తాన్ లో అత్యంత నిలకడైన బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు ఈ టాపార్డర్ బ్యాటర్ టీ20 ఫార్మాట్ లలో 49 మ్యాచ్‌లు ఆడి 13 హాఫ్ సెంచరీలతో 34 సగటుతో 1507 పరుగులు చేశాడు. 2023లో కాబూల్ ప్రీమియర్ లీగ్ లో ఒకే ఓవర్‌లో 48 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. ఈ మ్యాచ్ లో అటల్ కేవలం 56 బంతుల్లో 118 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. గత సంవత్సరం, ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెన్స్ టీ20 ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్ విజయంలో అటల్ కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో 5 మ్యాచ్‌ల్లో 368 పరుగులతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ రేస్ లో ఉంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో ఉంది. వారి తదుపరి మ్యాచ్ మే 8న గురువారం పంజాబ్ కింగ్స్‌తో ఆడాల్సి ఉంది. మరికాసేపట్లో ఈ మ్యాచ్ జరగనుంది. మరి ఈ మ్యాచ్ ప్లేయింగ్ 11లో ఢిల్లీ క్యాపిటల్స్ అటల్ కు ఛాన్స్ ఇస్తారో లేదో చూడాలి.

# అదే టైమ్ కు... రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ, రోహిత్

**హఠాత్తుగా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్**

**సాయంత్రం 7 గంటల 29 నిమిషాలకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన**

**ఐదేళ్ల క్రితం సరిగ్గా ఇదే సమయానికి టెస్టులకు వీడ్కోలు పలికిన ధోనీ**

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం హఠాత్తుగా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. సోషల్ మీడియా వేదికగా తాను రెడ్-బాల్ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. హిట్‌మ్యాన్ నిర్ణయం అభిమానులను షాక్ గురి చేసింది. అయితే, యాదృచ్ఛికంగా రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సమయం, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ లాంగ్ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన సమయం ఒకటే కావడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మహీ కూడా సైలెంట్‌గా సాయంత్రం వేళ సోషల్ మీడియా ద్వారా రెడ్-బాల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ధోనీ 2020లో ఏ క్షణాన రిటైర్మెంట్ ప్రకటించారో సరిగ్గా బుధవారం నాడు అదే సమయానికి (19:29 గంటలు) రోహిత్ కూడా తన టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. ఈ ఇద్దరూ సొంత గడ్డపై వాంఖడే స్టేడియంలో, విదేశీ గడ్డపై మెల్‌బోర్న్‌లో తమ చివరి టెస్టులు ఆడడం గమనార్హం. "హలో ఎవ్రీ వన్... నేను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నానని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. వైట్ డ్రెస్‌లో నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకు దక్కిన గౌరవం. సంవత్సరాలుగా నాపై మీ అందరి ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు" అని రోహిత్ టీమిండియా టెస్ట్ క్యాప్ ఫొటోతో తన టెస్ట్ రిటైర్మెంట్‌పై సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశాడు. కాగా, రోహిత్ సారథ్యంలో భారత జట్టు 24 టెస్టులు ఆడింది. ఇందులో భారత్ 12 టెస్టుల్లో విజయం సాధించగా... తొమ్మిదింట్లో పరాజయం పాలైంది. మూడు డ్రాగా ముగిశాయి. టెస్టుల నుంచి రిటైర్ అయిన రోహిత్ వన్డేల్లో మాత్రం కనిపించనున్నాడు. ఇక,



గతేడాది జరిగిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత పొట్టి ఫార్మాట్ నుంచి కూడా హిట్‌మ్యాన్ వైదొలిగిన విషయం విదితమే.

# కత్రినా కూడా వెయిట్ చేస్తుందట..!



జినాల్ జోషి ఒక ఫ్రేమ్ కోసం చాలా గ్లామ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఇప్పుడు అంతగా ఫాం లో లేదు కానీ ఒకప్పుడు అమ్మడు బాక్సాఫీస్ ని షేక్ చేసిన విషయం తెలిసిందే. బీ టౌన్ ఆడియన్స్ డ్రీం గర్ల్ గా కత్రినా అదరగొట్టేసింది. 2003 భూమ్ సినిమాతో బాలీవుడ్ కెరీర్ మొదలు పెట్టిన అమ్మడు ఇప్పటికీ అదే క్రేజ్ కొనసాగిస్తుంది. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ కాస్త దూకుడు తగ్గినా కత్రినా పాపులారిటీ మాత్రం అలానే ఉంది. అంతకుముందు ఏడాదికి 2, 3 సినిమాల్లో నటించిన కత్రినా కైఫ్ ఇప్పుడు ఒకటి మాత్రమే చేస్తుంది.లాస్ట్ ఇయర్ మెర్రీ క్రిస్ మస్ తో అలరించిన కత్రినా కైఫ్ నెక్స్ట్ హౌజ్ ఫుల్ 5 తో రాబోతుంది. పెళ్లైనా ఆమె గ్లామర్ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ అమ్మడు సెలెక్టెడ్ సినిమాలే చేస్తుంది. ఐతే ఈమధ్య బాలీవుడ్ హీరోయిన్స్ అంతా కూడా పాన్ ఇండియా మోజులో పడ్డారు. అందుకే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమాల వైపు చూస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపిక పదుకొనె, దిశా పటాని, కియరా అద్వాని, జాన్వి కపూర్ ఇలా అందరు కూడా బాలీవుడ్ నుంచి టాలీవుడ్ షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం అసలు వదులుకోవట్లేదు. ఐతే వీళ్లందరి కన్నా ముందే కత్రినా కైఫ్ తెలుగు ఆడియన్స్ కు పరిచయం ఉంది. భూమ్ తర్వాత అమ్మడు రెండో సినిమానే తెలుగులో వెంకటేష్ తో కలిసి మల్లీశ్వరి సినిమా చేసింది. బాలకృష్ణతో అల్లరి పిడుగు సినిమా కూడా చేసింది. తెలుగులో రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇటు వైపు చూడని కత్రినా ఇన్నాళ్లకు మళ్లీ టాలీవుడ్ మీద ఆసక్తి చూపిస్తుందని తెలుస్తుంది. కత్రినా ఓకే అనాలే కానీ మన మేకర్స్ ఆమెను ఒప్పించి స్టార్ సినిమాలో చేయించేస్తారు. ఐతే ఏ సినిమా పడితే ఆ సినిమా కాకుండా మంచి బజ్ ఉన్న సినిమా.. పాన్ ఇండియా మొత్తం ఊపేసే సినిమా చేయాలని కత్రినా భావిస్తుంది. అలాంటి అవకాశం వస్తే మాత్రం వెంటనే యెస్ చెప్పేయాలని చూస్తుందట. మరి ఇన్నేళ్ల తర్వాత కంత్రినాని మళ్లీ తెలుగు తెర మీదకు తెచ్చే ప్రయత్నం ఎవరు చేస్తారన్నది చూడాలి. కత్రినా టాలీవుడ్ ఎంట్రీ కోసం అమ్మడి ఫ్యాన్స్ కూడా ఎగ్జైటింగ్ గా ఉన్నారు.



ఆకాంక్ష సింగ్ ఒక ఫ్యాషన్ ట్రెండ్ సెట్టర్ కూడా అయిన బహుముఖ నటి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com